



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 24 | సంచిక : 96 | ది.12-6-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# సుపరిపాలనకు ఏడాది

## నేడే తల్లికి వందనం ప్రారంభం


- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

### పేదల సేవలో...

- రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ
- 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు
- పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

### యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు

- రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ
- మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు




### రైతుకోసం

- పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి
- 90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్
- జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

### సామాజిక సంక్షేమం

- బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం
- 30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

# సుపరిపాలనలో తొలి అడుగు

4.1

## ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

- Amaravati — రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం
- జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు
- మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం
- Bharat Petroleum — బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్
- విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్
- కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్
- కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్
- VIZAG STEEL Pride of Steel — విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ

### సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, TCS Tata Consultancy Services, ArcelorMittal, NVIDIA, LG, Reliance Industries Limited, XLRI Xavier School of Management, भारत इलेक्ट्रॉनिक्स BHARAT ELECTRONICS, DAIKIN, HCL, एनटीपीसी NTPC, TATA TATA POWER, SUZLON POWERING A GREENER TOMORROW, LuLu



"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."

## ఏరువాక పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి



**తిరువూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే శుభ సమయం ఏరువాక పౌర్ణమి కావున వ్యవసాయం లో ప్రధాన భూమిక పోషించే ఎద్దులను, నాగలిని పంటను పండించే నేలను పూజించి, కాకర్ల గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో ఏరువాక పౌర్ణమి పండుగ కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో పాడి పంటలు, సిరిసంపద లతో రైతులందరూ వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణా రెడ్డి, కాకర్ల గ్రామ పెద్దలు బోస్, మండల వ్యవసాయ అధికారులు పి .పద్మ, షేక్. టిప్పు సుల్తాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత



**పెడన,జూన్ 11 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలంలో శారదాయి పేట సెంటర్లో సుల్తానగరం నుండి ముక్కొల్లు వరకు 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్ బి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం పాల్గొన్నారు.అనంతరం ఆకుల మన్నాడు గ్రామంలో 28 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ పోతన స్వామి ఆకుల మన్నాడు నారికేడాలపాలెం సర్పంచులు మహమ్మద్ రఫీ జంపన రమాదేవి దాసరి ఉమసాయి రామ్ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మణరావు గోపి నాగ బాబు బొర్రా శ్రీను ఎన్ ఏ బేగ్ కట్ట మునేశ్వర రావు,కాస గాని శ్రీనివాసరావు అన్నం హరి రామకృష్ణ, శయన సోమయ్య,పోతన రామోజీ కాట్రగడ్డ సత్యనారాయణ ఎజ్జు శివాజీ, సిరివెళ్ల శ్రీను పోతుల రాము, కాట్రేడ్డి నాగ మురళి,బేతల స్వామి,వాకా శ్రీను, సమ్మెట రాఘవ ప్రసాద్ తమ్మన శ్రీనివాసరావు ఆలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అమ్మ లేనిది మనకు జన్మ లేదు రైతు లేనిదే రైతు లేనిది మనకు ఆహారం లేదు

● ఐఎంఏ అధ్యక్షులుడాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు



**తిరువూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** దేశానికి అన్నం పెట్టే అన్నదాత ఈ సంవత్సరం అంతా సిరుల పండించాలని పాడి పంటల అభివృద్ధి చెంది పంటలు బాగా పండించి దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి కడుపునిండా అన్నం పెట్టే రైతన్నలకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు అమ్మానాన్నలు మనకు జన్మనిస్తే రైతన్న మనము జీవించినంత కాలం మనకు ఏ స్వార్థం లేకుండా ఆహార అందిస్తాడు మరి ఒక్కసారి రైతన్నకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు

## దేవల మహర్షి జయంతి సందర్భంగా వృద్ధులకు నిత్యవసర సరుకులు అందించిన దేవంగా యూత్



**పెడన,జూన్ 11 (వార్తాప్రభ) :** దేవాంగ కుల మూలపురుషుడు శ్రీ దేవల మహర్షి జయంతిని పెడన దేవాంగ యూత్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన పట్నంలోని 12 వార్డుకి చెందిన మెట్ల లక్ష్మి అనే వృద్ధురాలికి.2 వ వార్డులోని గుడి వీధికి చెందిన కుర్మా వెంకటేశ్వరరావు దంపతులకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు,పండ్లు ,రొక్కం 4500 రూపాయలను దేవాంగ యూత్ అందించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ ,( రాష్ట్ర దేవాంగ యువజన ఉపాధ్యక్షులు )పుచ్చల సుబ్రహ్మణ్యం( రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉప కోశాధికారి ) పింజల రవీంద్ర ,కారుపర్తి రాము కటకం సుబ్బారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## తిరువూరు ఎమ్మార్వో గా మాచిరాజు



**తిరువూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** తిరువూరు మం డల రెవిన్యూ అధికారిగా మాచిరాజు ఉదయ భాస్కరరావు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. నూజివీడు రెవిన్యూ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తూ తిరువూరుకు బదిలీపై వచ్చారు..

## దమ్మాలపాటి రమేష్ అకాల మరణం



**పెనుగంచిప్రోలు, జూన్ 11 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ కార్యాలయం లో మండల అకౌంటెంట్ (పార్ట్ టైం)గా పనిచేస్తున్న దమ్మాలపాటి రమేష్ (45) గత ఏడు మాసాలుగా అనారోగ్యం (నోటిక్యాన్సర్)తో చికిత్స పొందుతూ బుధవారం హైదరాబాద్ లోని ప్రైవేటు హాస్పిటల్ లో మరణించా ర ని కుటుంబ సభ్యులు తెలిపినారు. ఈ రోజు స్వగ్రామం ముచ్చింతాలలో ఉదయం విద్యాశాఖ కార్యాలయ తోటి సిబ్బంది, ఉపాధ్యాయులు,బంధువులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. భార్య పులిచింతల ప్రాజెక్టు లో అసిస్టెంట్ ఇంజనీరింగ్ (ఏ ఈ) గా పనిచేయుచున్నారు. ఒక కూతురు 7వ తరగతి చదువు చున్నది.

# ఇదేనా.....స్వచ్ఛ వెల్లటూరు







**జి.కొండూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** గ్రామాలను స్వచ్ఛతగా తీర్చిదిద్దేందు కు ప్రతివారం పంచాయతీరాజ్ శాఖ అధికారులు గ్రామాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర అంటూ గ్రామాలలో బ్యానర్లు పట్టుకొని ర్యాలీ లు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.అయితే వీరి ప్రచారం కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి.కొన్ని గ్రామాలలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటుంది. ఉదాహరణకు వెల్లటూరు గ్రామ శివారు భీమవరప్పాడులో పాఠశాలకు వెళ్లే సిసి రోడ్డు బురద మడుగు ను తలపిస్తోంది.డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతోపాటు ఈ రోడ్డుకి చివరలో అడ్డంగా ఎత్తుగా మరో సీసీ రోడ్డు ను ఇటీవల నిర్మించడంతో పారిశుధ్య సమస్య జఠిలంగా మారింది.దీంతో సీసీ రోడ్డు పైకి వచ్చిన మురుగునీరు బయటికి పోయే మార్గం లేక రోజుల తరబడి ఆ మురుగునీరు సిమెంట్ రోడ్డుపైనే ఉంటున్నాయి.ఇదేనా స్వచ్ఛ వెల్లటూరు అంటే అని స్థానికులు అంటున్నారు.ఈ వీధిలో నివాసం ఉంటున్న కుటుంబాలు బురద మడుగుల్లో నుంచే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి.నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు పాఠశాలకు ఆ బురద రోడ్డు లో నుంచే వెళ్లాల్సి ఉంటుంది.అధికారులు వెంటనే స్పందించి మురుగునీరు పోయే ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన వితరణ





**గుంటూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** సమాధి సాయి రూపక్ ఝాన్సీ లక్ష్మీ ప్రవల్లిక ల రెండ వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కోటేశ్వరరావు, అనురాధ సహకారంతో వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక నాయుడు పేటలోని డంపింగ్ యార్డులో నివసిస్తున్న నిరుపేదలకు మధ్యాహ్న భోజనం తో పాటు దుస్తులు పిల్లలకు స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగినది. డంపింగ్ యార్డులో భోజనం ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ అన్నదానం లో 'అన్నం' అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు. ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ ఆహారం లేకపోతే జీవితమే లేదు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు. మన దేశంలో ప్రతి రోజూ కొన్ని లక్షల మంది ఆహారం లేకుండా ఆకలి బాధలతో అలమటించిపోతున్నారు. వీరిలో ముఖ్యం గా చిన్న పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు ఎక్కువగా ఉన్నారన్నారు. ట్రస్టు సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ మాట్లాడుతూ మనకు ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. "దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న" అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. మనిషి ఆశకు అంతులేదు. అదుపు అంతకన్నా ఉండదు, ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా, ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చును. అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారు కూడా ఉన్నారు. ఆకలిగొని ఉన్నవారికి అన్నదానం చేయలేకయినా అన్నం పెట్టే ఇంటినైనా చూపించమని పెద్దలు చెప్తారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటరీస్ చరణ్ రాజ్, దుర్గాప్రవీణ్, శీను మరియు భరత్ పాల్గొన్నారు

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న చంద్రగిరి మండలం

● ప్రజా నాయకుడు పులివర్తి నాని గెలుపుతో మా కష్టాలు తీరాయి





**చంద్రగిరి,జూన్ 11 (వార్తాప్రభ) :** దశాబ్దాల కాలం నుండి అభి వృద్ధికి నోచుకోని చంద్రగిరి మండలం నేడు దినదిన అభివృద్ధి చెందుతుందని మండలంలోని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పిస్తూ ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే అన్ని పంచాయతీలలో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరిస్తూ, కనీస సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వాటిని వెంటనే మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో పులివర్తి నానికి ప్రజలలో ఆదరాభిమానాలు మిన్నందుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం చంద్రగిరి పట్టణం బీ.డీ కాలనీ, ద్వారకానగర్ లో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్ లైన్ లకు శిలాఫలకాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలో త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఓవర్ హెడ్ ట్యాంక్ తో ప్రజలకు త్రాగునీరు అందించారు.చంద్రగిరి పట్టణంలో సుమారు 3 కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజల దాహం తీర్చిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రగిరిలో మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలియజేశారు. అనంతరం చంద్రగిరిలో నిర్మాణంలో ఉన్న గోవిందధామం పనులను కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం నాయుడు ,,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా ,టౌన్ పార్టీ అధ్యక్షుడు సక్కురి ధనంజయ రెడ్డి ,నర్సింగాపురం సింగిల్ విండో చైర్మన్ రాజుల గారి వినోద్ రెడ్డి , కోట బూత్ ఇంచార్జ్ మండలం లోకేష్ రాయల్ ,మఠంపల్లి అధ్యక్షులు హరి, మాజీ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి ,అక్కగార్ల కాలనీ అధ్యక్షులు లీలా కృష్ణ, పార్టీ నాయకులు గురుమూర్తి రెడ్డి ,టిడిపి యువజన నాయకులు కడియాల రవితేజ యాదవ్, మండల స్థాయి అధికారులు ,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలందరినీ అంగనవాడిలో చేర్పించండి : నాగమణి



**చంద్రగిరి,జూన్ 11 (వార్తాప్రభ) :** చంద్రగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల తొమ్మిదో తేదీ నుండి 12వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు సూపర్వైజర్ నాగమణి తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం స్థానిక చంద్రగిరి గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలతో కలిసి కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ 12 వ తేది వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అంగనవాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశ్యం 3 సం నిండిన పిల్లలందరిని అంగన్వాడీ లో చేర్పించాలని ఆమె కోరారు. పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత తల్లులకు తెలియజేయడం, అంగన్వాడీలలో అందించే విద్య పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది అన్న విషయం తల్లులకు తెలియజేసి 3సం నిండిన పిల్లలందరిని అంగన్వాడీలో చేర్పించడం 12 వ తేదీన మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాబ్యాసం చేయించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు కుసుమ, జయలక్ష్మి, కమల,శోభ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం సొమ్ము జమ నేడే

- తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,జూన్ 11 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికల హామీల లో భాగంగా పాఠశాల ప్రారంభోత్సవ శుభదినం రోజున తల్లికి వందనం కార్యక్రమం ద్వారా తెలుగింటి ఆడపడుచుల బ్యాంకు ఖాతాలకు ప్రతి ఒక్క విద్యార్థికి గురువారం (నేడు ) జమ కానున్నాయని కొలికపూడి శ్రీనివాసరావు తెలియజేశారు. తెల్లదేవరపల్లి సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో అన్ని రోడ్లు సిసి రోడ్లుగా గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి దంపతుల రిక్వెస్ట్ తో సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పింఛన్ తీసుకుంటూ చనిపోయిన భర్త పింఛన్లను నేడు భార్యకు అందిస్తున్నామన్నారు. గతంలో రెవెన్యూ శాఖ తెల్ల దేవరపల్లి భూములను రెడ్ మార్కులో ఉన్న వాటిని మార్చేందుకు జిల్లా కలెక్టర్ ను కలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకోవాలని అతి త్వరలో గ్రామాలలో అర్హులైన పేదలకు మూడు సెంట్లు ప్రభుత్వం నుండి ప్రకటన రానున్నది అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు, జిల్లా నాయకులు సుబ్బారావు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, చిన్న రాట్నాలు, డి ఈ లక్ష్మణరావు, టిడిపి నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్ డి వి ప్రసాద్ రావు ), గరిమెళ్ళ లోకేశ్వరరావు, మురుగుల ప్రసాద్, వేమన నవీన్ రవి వేగి శ్రీనివాసరావు , రాయల వేణు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నకోడుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



**కోడూరు, జూన్ 11 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ సమీపన ఉన్న లింగన్న కొడుపై వంతెన నిర్మాణానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పి ఎం జి ఎస్ వై -3 నిధులు రెండు కోట్ల 80 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## ఉల్లిపాలెం-వేణుగోపాలపురం రహదారి ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోడూరు, జూన్ 11 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం నుంచి వేణుగోపాలపురం వరకు నూతనంగా నిర్మించిన రహదారిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఎం జి ఎస్ వై -3 నిధులు మూడు కోట్ల 70 లక్షల రూపాయలతో 4.1 కిలో మీటర్ల మేర ఈ రహదారి నిర్మించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రహదారులకు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## యనమదల రామస్వామి సత్రం లో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**హనుమాన్ జంక్షన్,జూన్ 11 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంకు చెందిన యనమదల రామస్వామి సత్రం అవరణలో 29 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను బుధవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే చింతమనేని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయ ఈఓ పితాని తారకేశ్వరారావు ఆధ్వర్యంలో మేళతాళాలతో స్వాగతం పలికి రిబ్బన్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామ సీత, జనసేన నాయకులు గరికపాటి చంటి,తెలుగు దేశం పార్టీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవి, పావులూరి రామారావు, మట్టా శ్రీనివాసరావు,బెక్కం లక్ష్మీనారాయణ,చింతా జగ్గారావు, బెక్కం శ్రీనివాసరావు, సగ్గుర్తి శ్రీనివాసరావు,వీరంకి మురళి,హనుమాన్ ఆలయం మాజీ సభ్యులు కడుపూడి రాంబాబు, కిస్మ ,పెదపాడు ఎం అర్ ఓ కృష్ణ జ్యోతి, అప్పనవీడు ఇఓ పద్మాకరరావు ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి నాడు రైతులు జరుపుకునే వేడుకనే ఏరువాక

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జూన్ 11 (వార్తాప్రభ) :** ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చందర్లపాడు మరియు నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో బుధవారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొని దుక్కి దున్నారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఏరు అంటే ఎద్దులను నాగలికి కట్టి దున్నడానికి సిద్ధం చేయడం అని అర్థం. ఈ రోజు రైతులు కాడెద్దులను కడిగి వాటి కొమ్ములకు రంగులు పూసి, మెడలో గజ్జెలు, గంటలతో అలంకరిస్తారు. ఎడ్లకు కట్టే కాడిని పూజించి, ఎద్దులకు భక్షాలు తినిపిస్తారు. పొలాలకు వెళ్లి భూతల్లికి పూజలు చేసి దుక్కి దున్నడం ప్రారంభిస్తారు. తొలకరి జల్లుల ఆగమనంతో రైతులు ఆనందోత్సాహాల మధ్య వ్యవసాయ పనులు మొదలు పెడతారని తెలియజేశారు. ఏరువాక పౌర్ణమిలో ఎద్దుల బండిపై ప్రత్యేక ఆకర్షణగా తంగిరాల సౌమ్య నిలిచారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్ అధికారులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న దేవస్థాన సిబ్బంది కి ఘనంగా సన్మానం..



**పెనుగంచిప్రోలు, జూన్ 11 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు పనిచేయుచున్న సిబ్బంది బదిలీపై ఇతర దేవాలయాలకు వెళుతున్న సిబ్బందికి మరియు ఇతర దేవాలయాల నుంచి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వచ్చిన సిబ్బందికి ఆలయ కార్యనిర్వహణ అధికారి కిశోర్ కుమార్, మరియు కార్యనిర్వాహక ఇంజనీరింగ్ అధికారిణి. ఈ.ఈ. రమా వారిని ఘనంగా సన్మానించడం జరిగినది.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

### కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ సంబంధించి రు.81, 09,396 విలువైన 81 మందికి చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు అధికపుడి గాంధీ





**శేరిలింగంపల్లి,జూన్ 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగం పల్లి,మాదాపూర్, మియాపూర్,హఫీజ్ పేట్,చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 81 మంది లబ్ధిదారులకు 81,09,396/- ఎనభై ఒక లక్ష తొమ్మిది వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ 81 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని,పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పీఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు,మరియు లబ్ధిదారులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం. 2, స్ట్రీట్ నెం.3 లో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ మరియు స్థానిక నాయకులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి,చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని,దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,సమస్యలను పరిగణలోకి తీసుకొని,వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, రోడ్లు,మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు సింగ్,శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్,సత్తార్, అర్జున్,సత్యనారాయణ, సదానంద్,ఇబ్రహీం,ముకేష్ సింగ్,విజయ్ సింగ్,గణేష్, ప్రకాష్,చరణ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో పనులు సకాలంలో జరగడం లేదు

### ఆరోపించిన ఎన్జీవో భాగ్యలక్ష్మి ఫౌండేషన్ ఫౌండర్ మాణిక్య చారి




**కుత్బుల్లాపూర్ జూన్ 11 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయం లో గత రెండు నెలల నుండి అధికారులు కుల దృవీకరణ పత్రాలు సకాలంలో అందజేయలేకపోతున్నారని ఎన్జీవో భాగ్యలక్ష్మి పౌండేషన్ ఫౌండర్ మాణిక్య చారి అన్నారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లేనందున పనులు సకాలంలో జరగడంలేదని, స్కూల్స్ కాలేజీలు పునః ప్రారంభం అవడంతో విద్యార్థులకు కులం దృవీకరణ, ఆదాయ దృవీకరణ పత్రాలు అవసరం నిమిత్తం వారు తాసిల్దార్ కార్యాలయానికి పోటెత్తారని, కార్యాలయం చుట్టూ బాధితులు తిరగడమే గాని పనులు ఏమాత్రం జరగడం లేదని ఆరోపించారు. కావున సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని తొందరగా వారికి అవసరమైన పత్రాలను అందజేయాలని ఆయన కోరారు.

# ఆసుపత్రుల్లో సీసీ కెమెరాల నిఘా అవసరం!!

- సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- అడ్మిట్ వార్డ్, చిల్డ్రన్ వార్డు వద్ద నిఘా పటిష్టంగా ఉంచాలి
- అనుమానాస్పదంగా తిరిగే వారిని పరిశీలించి సమాచారం ఇవ్వాలి
- గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆసుపత్రుల్లో సీసీ కెమెరాల నిఘా అవసరం అని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తేల్చి చెప్పారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఏరియా ఆసుపత్రులలో భద్రతా చర్యలపై ఏసిపి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఆసుపత్రిలో విధులు నిర్వర్తించే సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. అడ్మిట్ వార్డ్, చిల్డ్రన్ వార్డు వద్ద నిఘా పటిష్టంగా ఉంచాలి అని తెలిపారు. అనుమానాస్పదంగా తిరిగే వారిని పరిశీలించి సమాచారం ఇవ్వాలి అని సూచించారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే పోలీస్ శాఖకు తక్షణమే సమాచారం అందించాలని, ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ పరిశీలనలో ఆసుపత్రుల ఆర్ఎంవోలు, సూపరింటెండెన్స్, హాస్పిటల్ సిబ్బందికి ఏసిపి వివిధ సూచనలను చేశారు.

# "ఇది మన హక్కు" టైటిల్ అదుర్స్!!

- ఫ్యూచర్ అంతా డిజిటల్ మీడియాదే హవా
- నేటి సమాజంలో ప్రశ్నించడమే అతిపెద్ద బాధ్యత
- దేశ అభివృద్ధి, సమాజ మార్పు కోసం పత్రికలు పనిచేయాలి
- హక్కులను తెలియజేస్తూ, హక్కులను పొందేలా మధ్యవర్తిత్వం వహించాలి
- సింగరేణి ఆర్జీవన్ ఫారెస్ట్రీ మేనేజర్ భానోత్ కర్ణ నాయక్
- సీనియర్ కాంగ్రెస్ లీడర్ బొంతల రాజేష్







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**"ఇది మన హక్కు" టైటిల్ అదుర్స్ అని సింగరేణి ఆర్జీవన్ ఫారెస్ట్రీ మేనేజర్ భానోత్ కర్ణ నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇది మన హక్కు సమాచార పత్రిక (డిజిటల్ మీడియా) ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణ నాయక్ హాజరయ్యారు. మరో అతిథి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, ఇది మన హక్కు ఫౌండర్ అండ్ చైర్మన్ వడ్లకొండ వెన్నెల, మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎడిటర్ వడ్లకొండ మహేందర్ గౌడ్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు నాయక్. కార్యక్రమంలో అతిథులుగా మాదాసు రామ్మూర్తి, దయానంద్ గాంధీ, జేవి రాజు, వడ్డేపల్లి శంకర్, పర్లపల్లి రవి, పూర్మ శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, పండితులు గోవర్ధనగిరి శశిధరాచార్యులు పాల్గొని తమ తమ సందేశాలను, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథులు మాట్లాడుతూ...... ఫ్యూచర్ అంతా డిజిటల్ మీడియాదే హవా అని తెలిపారు. నేటి సమాజంలో ప్రశ్నించడమే అతిపెద్ద బాధ్యత అని దేశ అభివృద్ధి, సమాజ మార్పు కోసం పత్రికలు పనిచేయాలి అని అన్నారు. హక్కులను తెలియజేస్తూ, హక్కులను పొందేలా మధ్యవర్తిత్వం వహించాలి అని సూచించారు. కార్యక్రమం అనంతరం ఇది మన హక్కు బాధ్యులకు ఘన సన్మానం నిర్వహించారు. అతిథులందరికీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట ను విజయవంతం చేయాలి.

### జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనీనా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, జిల్లాలో జూన్ 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ ముందుగా అంగన్వాడి కేంద్రాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే విధంగా చర్యలు తీసుకోని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు.మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, తదుపరి స్వచ్ అంగనవాడిలో భాగంగా అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలని, గ్రామా పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ఫ్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, త్రుచా తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అమృతం పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు., అంగనవాడి కేంద్ర పరిసరాలలో ఇంకుడు గుంతలతో పాటు పోషణ వాటికలు ఏర్పాటు చేయటం, గ్రామ పట్టణ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం, అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్యా విధానంపై తల్లిదండ్రుల అవగాహన కల్పించడం మన లక్ష్యమని తెలిపారు.

# కాంగ్రెస్ అధిష్టానానికి ఝాన్సీ రెడ్డి కృతజ్ఞతలు



**తొర్రూర్ జూన్ 11 (వార్తా ప్రభ)** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పదవికి ఎంపిక చేసిన సందర్భంగా ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లు బుధవారం,తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి, వ్యక్తిగత సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, తనకు టిపిసిసి ఉపాధ్యక్ష పదవికి అవకాశం కల్పించినందుకు, పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ పట్ల నిబద్ధతకు ఇది గుర్తింపు, తో పాటు బాధ్యతగా భావించి ప్రతి ఒక్క కార్యకర్తను మద్దతుగా నడిపించి కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన ఝాన్సీ రెడ్డి, మహిళా నేతలకు ప్రేరణగా నిలుస్తుంది అని తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# తడిచెత్త పొడిచెత్త విభజనపై మున్సిపల్ కమిషనర్ అవగాహన

### *వందరోజుల కార్యక్రమంలో అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్ ఎన్ .వసంత,*





**జవహార్ నగర్, జూన్ 11 (వార్తా ప్రభ)**జవహార్ నగర్ మున్సిపల్ పరిధిలోని 17వ డివిజన్ లో వంద రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ పరిధిలో 17వ డివిజన్ యందు డ్రైనేజ్ శుభ్రం చేయుట వీధి కుక్కలు పట్టడం జవహర్ నగర్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయుట మొదలగు పనులను చేయుటకు గాను జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్. ఎన్ వసంత, మహిళ సంఘాల వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఏ మాధవాచారి, శానిటైజర్ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఇంజనీర్ సందీప్,మున్సిపల్ సిబ్బంది, మరియు వైయస్సార్ నగర్ కమిటీ సభ్యులు, అధ్యక్షుడు, ఎండి జావిద్ పాషా, స్వామి, ఐలయ్య, మాలాద్రి, గిరి, రాజు, శ్రీకాంత్, సంతోష్, శారద, కవిత, అంజలి విక్టోరియా, జ్యోతి, లక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.


# కెసిఆర్ పాలనే తెలంగాణ కు శ్రీరామరక్ష

### బారాస శ్రేణులు



**శేరిలింగంపల్లి,జూన్ 11 (వార్తాప్రభ):**కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి.ఆర్.కే భవన్ కు చేరుకున్నారు కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్,మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కెసిఆర్ కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి,బట్ట కాల్చి మీద వేసి దోషి గా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణం ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడు ఆయనని ఎవ్వరూ ఏమి చెయ్యలేరని, తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక.కేసీఆర్ బలపడు తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారం లో కీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతి నీ అనుసరిస్తున్నారని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రం కీ శ్రీరామరక్ష అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్,బాబాయ్,శంకర్ నాయక్,సతీష్. రాజు ముదిరాజ్,అవినాష్ రెడ్డి, శ్రీనివాస్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ కు అభినందనల వెల్లువ



**కూకట్ పల్లి,జూన్ 11(వార్తాప్రభ):**టీపీసీసీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి బడుగు బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ నీ బుధవారం వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి.ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కి ఉపాధ్యక్షుడు నియమించడం చాలా సంతోశకరమైన విషయమని అన్నారు.కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ.బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాల నర్సింహా,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్,ముప్పురి బాలరాజు,ఎస్.కె. వాహజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బలమైన ముద్ర వేస్తున్న లోకేష్

చంద్రబాబును చూస్తే ఒక బలమైన ముద్ర కనిపిస్తుంది. ఆయన విజనరీ అంటారు. అంతే కాదు సైబరాబాద్ రూపకర్తగా నిర్మాతగా బాబుకు ఎనలేని పేరు ఉంది. అలాగే ఐటీ సృష్టికర్తగా హైదరాబాద్ లో ఐటీ వైభవానికి ముఖ్య కారకుడిగా చెప్పుకుంటారు.అలాగే వైఎస్సార్ అంటే సంక్షేమానికి కేరాఫ్ గా ఒక బలమైన ముద్ర వేసుకున్నారు. ఇలా నాయకులు ఎవరైనా తమదైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంటేనే పాలిటిక్స్ లో దీర్ఘకాలం మనగలరు. ఇపుడు లోకేష్ కూడా తన తండ్రి బాటలో నడుస్తున్నారు. ఆయనకు బ్రహ్మాండమైన శాఖలు దక్కాయి. వాటితోనే తన విజన్ ఏంటో చూపించాలని లోకేష్ తాపత్రయపడుతున్నారు.లోకేష్ చేతిలో ఐటీ ఎలక్ట్రానికిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మానవ వనరులు, భారీ పరిశ్రమలు వంటి శాఖలు ఉన్నాయి. ఏపీలో ఐటీ ని విస్తరించాలని లోకేష్ చూస్తున్నారు. తద్వారా తన తండ్రికి హైదరాబాద్ అభివృద్ధి ప్రదాతగా వచ్చిన పేరును తానూ సంపాదించుకోవాలని చూస్తున్నారు. అదే విధంగా భారీ పరిశ్రమలను ఏపీకి తీసుకుని రావడం ద్వారా పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు అందించడం ద్వారా లోకేష్ తన మార్క్ చూపించాలని ఆరాటపడుతున్నారు.ఇక విద్యా శాఖలో సైతం ఆయన సంస్కరణలు చేపట్టాలని చూస్తున్నారు. ఏపీలో ఉన్న మొత్తం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం పూర్తి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ని వాటికి అందించడం, అలాగే అప్ టూ డేట్ గా ఏపీలో విద్యా వ్యవస్థ ఉండేలా చూడడం, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం వంటివి చేయాలని లోకేష్ భారీ టార్గెట్లే పెట్టుకున్నారు.ఇక లోకేష్ తన యాక్షన్ ప్లాన్ లో భాగంగా వచ్చే నెల నుంచి ఏపీలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించేలా లోకేష్ ప్రొగ్రాం డిజైన్ చేసి పెట్టుకున్నారు. అంతే కాదు రానున్న రెండేళ్ళ కాలంలో తన శాఖల ద్వారా ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని ఆయన ఆలోచిస్తున్నారు.ఇప్పటికే ఆకస్మిక తనిఖీల పేరుతో కొన్ని ప్రభుత్వ పాఠశాలలను లోకేష్ సందర్శించారు. ఇక వచ్చే నెల నుంచి ఈ తరహా సందర్శనలు ఉంటాయని అంటున్నారు. తద్వారా ఆయా పాఠశాలలలో నెలకొన్ని పరిస్థితులు అక్కడి సమస్యలు విద్యా వాతావరణం ఇవన్నీ కూడా తెలుస్తాయని దాంతో పరిష్కారాలు చేయడం సులువు అవుతుందని భావిస్తున్నారు.ఇక ఉమ్మడి ఏపీలో విభజన ఏపీలో చాలా మంది విద్యా శాఖ మంత్రులుగా పనిచేశారు. అయితే మండలి వెంకట కృష్ణారావు 1970 దశకంలో విద్యా శాఖ మంత్రిగా కాంగ్రెస్ హయాంలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

## అస్వస్థతకు గురైన ముద్దం రంగబాబును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండి జూన్ 11 (వార్త ప్రభ)** ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వర రావు,ఈ రోజు మధ్యాహ్నంకలిదిండి మండలం,పెదలంక లో ముద్దం రంగబాబు, ఇటీవల అస్వస్థతకు గురికాగా,వారి స్వగృహమునకు వెళ్లి వారిని పరామర్శించారు.వీరితో వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి అయినాల బ్రహ్మాజీ,రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి మహమ్మద్ గాలిబ్ బాబు,నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షురాలు దున్న బేబీ,కలిదిండి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిలపాల వెంకటేశ్వరరావు,నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు పాము రవికుమార్,కొండంగి ఎంపీటీసీ సభ్యులు ఇమ్మనేని లక్ష్మణరావు,కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము,మారుబోయిన విష్ణు, ఈదా మురళీ,కన్నా రమేష్, దుగ్గిరాల రమేష్,కోకా ఎకో నారాయణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం




బాలలు ఉండాల్సినది పనిలో కాదు బడిలో. కానీ దురదృష్టవశాత్తు కొంతమంది బాలలు వివిధ కారణాల వల్ల బాలకార్మికులుగా వెట్టిచాకిరికి గురౌతూ బాల్యదశలో అనుభవించవలసిక ఆనందమయ బాల్యాన్ని కోల్పోయి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. బాలకార్మిక వ్యవస్థ అభివృద్ధికి అవరోధం అవుతుంది. అందువలన బాలకార్మిక వ్యవస్థను గురించిన అవగాహనను ప్రజలలో కల్పించడానికి, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చర్యలు తీసుకునేందుకు ఐక్యరాజ్యసమితి మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐ.యల్.ఓ) సంయుక్తంగా “ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం” ని ప్రతి సంవత్సరం జూన్ 12న జరపాలని నిర్ణయించడం జరిగింది. ఈ రోజున బాలకార్మిక వ్యవస్థను గురించిన అవగాహన కల్పించడం, బాలలకు ఉండే హక్కుల గురించి అవగాహన కల్పించడం, బాలకార్మిక వ్యవస్థ వల్ల సమాజానికి ఎదురయ్యే ప్రతికూల ప్రభావాలను ప్రజలందరికీ తెలియజేస్తూ, ప్రజలు భాగస్వామ్యంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రణాళికలను రూపొందించడం జరుగుతుంది. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ద్వారా బాలలందరికీ విద్య, ఆరోగ్యం మరియు మంచి భవిష్యత్తును అందించే వీలు కలుగుతుంది. ‘నేటి బాలలే రేపటి పౌరులు’ . కాబట్టి మంచి పౌరులను సమాజానికి అందించే సంకల్పనతో ప్రతి ఒక్కరూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేయాలి. బాలలందరికీ విద్య, ఆరోగ్యాలను అందించుట ద్వారా బాలలకు బంగారు భవిష్యత్తుని అందించినవారమౌతాము.

**-కొల్లాబత్తుల సూర్య కుమార్**
పాలకొల్లు

# ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది.



**మచిలీపట్నం జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ సెక్రెటరీ, ఏ. వి. రమణ బుధవారం మచిలీపట్నం సిడింబి అగ్రహారంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ పటిష్టత తదితర అంశాలపై చర్చించుకుని మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తోంది అన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పిన అమరావతి రాజధానిపై ఇంకా విషం చిమ్ముతూ రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకుండా అడ్డు తగులుతూ జగన్ రెడ్డి తన పేటీఎం బ్యాచ్ తో రాష్ట్రం అభివృద్ధి కాకుండా అడ్డు పడుతున్న విధానాన్ని ప్రజలు గమనించాలి అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై చంద్రబాబు విశ్లేషణ చేసుకుంటూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా కృషి చేస్తున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా మంత్రి నారా లోకేష్ ప్రతినిత్యం కార్యకర్తలతో మమేకమవుతూ కార్యకర్తల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ కోసం కష్టపడే వారికి మంచి గుర్తింపు ఇచ్చేలా మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెట్టించడమే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అన్నారు. చంద్రబాబు 24 గంటలు పనిచేస్తూ ఆయనతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో కూడా పనిచేయించుతూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేయడం చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి వారి పరివారం విష ప్రచారాలకు తెర లేపి సాక్షి పత్రిక ద్వారా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్రాతలు రాయించడం జరుగుతోందని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి జగన్మోహన్ రెడ్డి వారి పరివారం చేసే పిచ్చి చేష్టలను ఎప్పటికప్పుడు ప్రజలు తిప్పి కొట్టి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న చంద్రబాబుకు అండగా నిలవాలి అని ప్రజలను కోరారు. పార్టీ కోసం ఎప్పటినుండో అంకితభావంతో పనిచేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ సెక్రెటరీ, ఏ. వి. రమణ ను గొర్రెపాటి గోపీచంద్ తో పాటుగా ప్రముఖ ఎన్నారై, గొర్రె పాటి శ్రీనివాస్ చంద్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ లు ఘనంగా సత్కరించారు.

# లా అండ్ ఆర్డర్ పోలీసులనుండి తప్పించుకొన్నా.. సి సి కెమెరాల నిఘా నేత్రాల నుండి తప్పించు కోలేరు

● ఈ నెల 1 నుండి 10 వ తేదేవరకూ సి సి కెమెరాల ద్వారా 751 కేసులు నమోదు ● రూ 7 లక్షల 85 వేల 355 లు జరిమానా రూపంలో వసూలు ● నగర ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ వెల్లడి




**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరములో ద్విచక్ర వాహనములు, ఆటోలు, కార్లు మరియు ఇతర వాహనములు నడుపే వారు, ట్రాఫిక్ పోలీసులు, లా %ు% ఆర్డర్ పోలీసులు నుండి తప్పించుకొన్నా...నగర పోలీసులు ఏర్పాటు చేసిన సి సి కెమెరాల నిఘా నేత్రాల నుండి తప్పించు కోలేరని ఈ నెలలో సి సి కెమెరాల్లో పట్టుబడ్డ కేసుల సంకే చెబుతుంది. నగర పోలీసులు బిఉదయం విడుదల చేసిన లెక్కలే చెబుతున్నాయి.తమ వాహనమునకు నెంబర్ ప్లేట్ సరిగా కనపడకుండా నిమ్మకాయలు, పోస్టర్లు అడ్డు పెడుతున్నారు అలాగే కొంతమంది వాహన చట్టం రూల్స్ కు విరుద్దంగా నెంబర్ ప్లేట్ లను మార్చి ఇష్టం వచ్చినట్లు అక్షరాలను చిన్నవి, పెద్దవి చేసి వాహనమునకు బిగించడం, హీరోలు మరియు ఇతర బొమ్మలను వేయడం చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడుపు వారు హెల్మెట్ లను తలకు పెట్టుకోకుండా బండికి ముందువైపు పెట్రోల్ ట్యాంక్ మీద వెనకవైపు తగిలించు కొని వాహనమును నడుపుతున్నారు. అలాగే కొంతమంది వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ల వద్ద స్టాప్ లైన్ దాటి ముందుకు వెళ్ళి తమ వాహనములను నిలిపి సిగ్నల్ జంప్ చేస్తున్నారు. కొంతమంది వాహన దారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ తమవాహనములను నడుపుతున్నారు. కొంతమంది వాహనదారులు ట్రిపుల్ రైడ్, రాంగ్ సైడ్ డ్రైవ్ మరియు రాంగ్ పార్కింగ్ చేస్తున్నారు. ఇవన్నీ పోలీసులే గమనించాల్సిన పనిలేదు సి సి కెమెరాలు ఫోటోలు తీస్తున్నాయి జాగ్రత్తగా వుండండి.ఏ విధముగా నైనా మోటార్ చట్టం రూల్స్ ను అధికమి%శీ%చి వాహనము నడుపు వారికి ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద సి సి కెమెరాల ద్వారా ఫోటోలు తీసి సదరు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారికి ఈ నెల 1 నుండి 10 వరకు 751 కేసులు నమోదు చేసి రు. 7,85,355/- జరిమానా విధించడమైనదని పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు, సూచనల మేరకు విజయవాడ నగరములో అన్ని ట్రాఫిక్ జంక్షన్ల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను పర్యవేక్షిస్తునారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారికి పై విధముగా జరిమానా విధించడం జరుగును, కావున వాహన దారులు అందరూ తప్పనిసరిగా మోటార్ వాహనాలు చట్టం రూల్స్ పాటించి తమ వాహనమును నడపవలసినదిగా ట్రాఫిక్ అదనపు డి.సి.పి ఎ.వి.ఎల్ ప్రసన్న కుమార్ తెలిపారు.

# కనుల పండువగా రెడ్డి సంఘం, ఆర్య కాపు, యాదవ, వెలమల శ్రీ మదన వేణుగోపాలస్వామి రథోత్సవం




**కనిగిరి జూన్ 11 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రెడ్డి సంఘం, ఆర్య కాపు, యాదవ, వెలమ సంఘాల ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేరళ వారి మేళ తాళాలు, కనక తప్పెట్లు, తీన్మార్ డ్రమ్స్, బేతాళ వేషధారణ, దేవీ దేవతల విచిత్ర వేషధారణ, కోలాటములతో వాణసంచాతో కనుల పండువగా నిర్వహించారు. పామూరు పట్టణం గ్రామోత్సవంతో శోభాయమానంతో వెల్లి విరిసింది. మధ్యాహ్నం సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి సౌజన్యంతో దేవస్థానంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఘనంగా నిర్వహించారు. రాత్రి మాదిరెడ్డి నారాయణరెడ్డి సౌజన్యంతో నెల్లూరు రింగ్ రియాజ్ ఈవెంట్స్ వారిచే గొప్ప పాట కచ్చేరి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. బైరెడ్డి జయరామిరెడ్డి, తుమ్మ కొండారెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, ద్వారశీల సుబ్బారెడ్డి, గాజులపల్లి వెంకట్ రెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ హాజీ గౌస్ తదితర రెడ్డి సంఘం వారు, ఆర్య కాపు సంఘం వారు, యాదవ సంఘం వారు, వెలమ సంఘం వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షపు నీరు రోడ్డుపైన నిలువ ఉండకుండా అప్రమత్తంగా ఉన్న విఎంసి సిబ్బంది

### రాత్రివేళలైనా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారుల చర్యలు




**విజయవాడ పశ్చిమ జూన్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసిన సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.చీఫ్ ఇంజనీర్, పర్యవేక్షణ ఇంజనీర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఫోన్లో మాట్లాడి వర్షం పడినప్పుడు ఎక్కడైతే రోడ్డుపైన నీటి నిల్వలు నిలుస్తాయో అక్కడ వెంటనే నిలవకుండా “మొన్సూన్ యాక్షన్ ప్లాన్” లో భాగంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం అధికారులు రోడ్డుపైన నిల్వ ఉండే ప్రదేశాలకు వాహనాలను పంపించి వెంటనే రోడ్డుపైన నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు వెంటనే ఫీల్డ్ సిబ్బందిని పంపించి నీళ్ళు నిల్వ ఉన్న ప్రదేశాలలో ప్రణాళిక బద్ధంగా వారు కేటాయించిన వాహనాలు అక్కడ చేరేటట్టు చూసుకొని అక్కడ ఉన్న నీటి నిల్వలను వెంటనే తొలగించారు. బుధవారం ఉదయం కూడా వర్షం పడుతున్నప్పటికీ కమిషనర్ అధికారులతో వైర్లెస్ సెట్ లో మాట్లాడి అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందిని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ను అభినందించిన కృష్ణా జిల్లా ఎస్పీ.



**మచిలీపట్నం జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఎస్పీ కార్యాలయంలో బుధవారం కృష్ణా జిల్లా క్రైమ్ మీటింగ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు నగదు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చలానాలు విధించబడి ఎప్పటి నుండో మరుగునపడి ఉన్న 1927 చలానాలను వసూలు చేయడం ద్వారా సుమారు రూ. 32 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. విధి నిర్వహణలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ప్రతిభకు గుర్తింపుగా నగదు రీవార్డు ను ఎస్పీ ఆర్ గంగాధర్ రావు చేతుల మీదగా అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బందరు ట్రాఫిక్ పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## శాఖాధిపతులతో కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమీక్ష సమావేశం



**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూన్ 13, న జరిగే కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో బుధవారం ఉదయం శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అడిషనల్ ఎజెండా ఉన్న ప్రతిపాదనలను శాఖధిపతులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ , ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ , సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీ డి) పి.వెంకటనారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఇన్చార్జ డాక్టర్ లత, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిసిన మంద కృష్ణ మాదిగ



**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి మే నెలలో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే!ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సుజనాను మందకృష్ణ మాదిగ బుధవారం మర్యాదపూర్వకంగా కలవడంతో ఆయన ఆత్మీయ ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించారు రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల పద్మశ్రీ పురస్కారం అందుకున్న మందకృష్ణను సుజనా చౌదరి అభినందించారు. పద్మశ్రీ పురస్కారాన్ని సమాజానికి అంకితం చేసిన ఆయనను కొనియాడారు. భగవంతుని ఆశీస్సులతో కోలుకున్న సుజనా అతిత్వరలో ప్రజా సేవలో నిమగ్నమవ్వాలని మందకృష్ణ ఆకాంక్షించారు.

## రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ సమావేశంలో ఎమ్మెల్యే కామినేని.

**కైకలూరు జూన్ 11 (వార్త ప్రభ)** ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ విజయవాడలో అసెంబ్లీ ఉప సభాపతి ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు తో కలిసి రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఫిషరీస్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ఫిషరీస్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)సుమారు 75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ 52 వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. మల్లికార్జున పేటలోని సంపర తాతబ్బాయి కళ్యాణ మండపం నుండి పోతిన అప్పన్న వీధి వరకు నూతన తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రగతి న్యూ హెచ్. ఐ. జీ హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ప్రభుత్వ స్థలంలో రూ 29.50. లక్షలతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి భూమి పూజ చేశారు.నిర్మాణ పనులలో నాణ్యత, ప్రమాణాలు పాటించి పనులను సకాలంలో



పూర్తిచేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశించారని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కాంట్రాక్టర్ కు తెలిపారు. కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు... ఈ కార్యక్రమం లో ఇ.ఇ సురేఖ, డీ.ఇ కరుణాకర్, ఎ .ఇ రామకృష్ణ, డీ.ఇ పురుషోత్తం, ఎ.ఇ రామకృష్ణ, ఎ.ఇ ఖలీల్ భాష 52 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడుదొడ్ల రాజా ఎన్డీఏ కూటమి నేతలు గోలి శ్రీనివాసరావు, గంట రాజు, పాతూరి నూకరాజు, శ్రీనివాసరావు , రౌతు రమ్య ప్రియ,పగడాల కృష్ణ, బెన్నా భక్తుల సోమేశ్వరరావు , సుజనా మిత్ర కోఆర్డినేటర్లుసప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరిని పరామర్శించిన బీజేపీ సీనియర్ నేతలు

**వల్లూరిశ్రీమన్నారాయణ కుక్కపల్లి నాగేశ్వరరావు**



**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ను పశ్చిమ బీజేపీ సీనియర్ నేతలు వల్లూరి శ్రీమన్నారాయణ , కుక్కపల్లి నాగేశ్వరరావు పరామర్శించారు.ఇటీవల లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే!ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి ను బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. సుజనా ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని ప్రజా సేవకు పునరంకితం కావాలని వల్లూరి శ్రీమన్నారాయణ, కుక్కపల్లి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## చిట్టినగర్ నగరాల శ్రీవారి ఆలయంలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు





**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ చిట్టినగర్ చిట్టి తిరుపతిగా వెలుగొందుచున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం వేడుకలు బుధవారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా విద్యుత్ అలంకరణలతో, చలువ పందిరలు వేసి దేవస్థానం ప్రాంగణంలో ఐదు రకాల హోమగుండం లు తయారుచేసి మొదటి రోజు ఉదయం 6 గంటలకు కృష్ణానది తీరాన 108 మంది పుణ్యస్త్రీ లతో దుర్గా ఘాట్ నుండి 108 కళాశ లతో కృష్ణా జలాలను తీసుకువచ్చి పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి 108 కళాశఅభిషేకం చేసి పాలు పెరుగు తేనె నెయ్యి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పెండ్లి కుమారుడుగా చేశారు. సాయంత్రం విశ్వక్సేన పుణ్యాహవచనం,అఖండ దీపారా



ధన,అంకురార్పణ, వాస్తు పూజ,వాస్తు హోమం, దీక్షాచరణ, కంకణ ధారణ గరుడ ఆరాధన,తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. తదనంతరం దేవస్థానం కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదములను భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఖానస ఆగమొక్తంగా పాంచానిక దీక్షతో జరుగుతున్నట్టు డాక్టర్ మరుపిళ్ల హనుమంతరావు దేవస్థాన కార్యదర్శి, కోశాధికారి న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా , వైస్ ప్రెసిడెంట్ మరు పిల్ల సత్యనారాయణ , కామందుల నరసింహారావు, బంక హనుమంతరావు , పోతిన వెంకట ధర్మ రావు , పోతిని సాంబశివరావు, రాంపిల్ల వాసు,తమ్మిన శ్రీనివాసరావు, పిళ్ల సూరిబాబు తదితరులు భక్తులకు సేవల్లో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై తహసీల్దార్ కి మెమోరాండం సమర్పించిన పాత్రికేయులు:



**రెడ్డిగూడెం జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో "జర్నలిస్టుల డిమాండ్స్ డే" సందర్భంగా రెడ్డిగూడెం మండలంలో పని చేస్తున్న పాత్రికేయులు తహసీల్దారు జె.సుశీలా దేవి కి మెమోరాండం సమర్పించారు. సమాజంలో ప్రభుత్వానికి – ప్రజలకు మధ్య అను సందానంగా ఉంటూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పని చేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, రిటైర్ అయిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల దాడులు జరగకుండా కమిటీని ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులైన జర్నలిస్టులకు రాష్ట్ర కేంద్రంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలనే మొదలైన 11 డిమాండ్స్ తో కూడుకున్న వినతిపత్రం తహసీల్దార్ కు అందజేశారు. పాత్రికేయుల వినతిపత్రం స్వీకరించిన తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. పై అధికారులకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కె శ్రీనివాసరావు, సిహెచ్ విజయకుమార్, బి సి హెచ్ వి సూర్యనారాయణ, ఎం ప్రసాదరావు,సి హెచ్ సుబ్బారావు, కె శ్రీను, సిహెచ్ ప్రవీణ్, , ఎం వంశీ, బి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు ఉప సర్పంచ్‌గా కె.వి.ఎం. నాయుడు ఎన్నిక పాలకవర్గ సభ్యుల అభినందనలు



**కైకలూరు జూన్ 11 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కైకలూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా కె.వి.ఎం. నాయుడు ఎన్నుకోబడిన సందర్భంగా పలువురు పాలకవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. ప్రజాసేవ పరంగా నాయుడు అనుభవం, నిబద్ధత పట్ల వారు ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా నిర్వహించిన చిన్న సభలో పలువురు సభ్యులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నాయుడు నాయకత్వం ఎంతో తోడ్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కె.వి.ఎం. నాయుడు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభీష్టాలను నిలబెట్టే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ ఎన్నిక కైకలూరులో హర్షాతిరేకాలను రేకెత్తించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.తధానంతరం ఏలూరు వెళ్లి డిపిఓ మరియు డి ఎల్ పి ఓ ని కలిసి కైకలూరు గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలు వివరించారు.ఈ కార్యక్రమంలో కైకలూరు ఉప సర్పంచ్ గా ఎన్నికైన కెవిఎన్ నాయుడు, కైకలూరు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగింటి ఆడపడుచుల్లారా..కుల మతాలను పార్టీలను" పక్కన పెట్టండి..

- సమాజంలో మహిళలు గౌరవంగా తలెత్తుకునే విధంగా కలిసికట్టుగా పోరాడండి
- మీ అన్న లాంటి వాడిని దళితరత్న పి రాజేష్



**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధికార ప్రతినిధి దళిత రత్న తెలుగింటి ఆడపడుచులకు ఓ ప్రకటనలో ఓ హితవు చెప్పారు. రాజకీయ పార్టీలను.. కులాలు, మతాలు పక్కనపెట్టి మహిళలంతా మహిళా హక్కుల నిమిత్తం కలిసికట్టుగా ఉండండి... సమాజంలో మహిళలకు ఉన్న గౌరవం మర్యాదలను కాపాడుకోండి... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళాసోదరీమణులందరికీ ఒక చిన్న మనవి"". మీరింకా మీ మాజీ నాయకుడు భ్రమలోనే ఉన్నారు జాగ్రత్త అని హితవు పలికారు. గతంలో పదవులు ఇచ్చారు అప్పుడు అభిమానం చూపించిన తప్పులేదు.. కానీ మీ మాజీ నాయకుడు దుర్మార్గుడుఅయినటువంటి"" జగన్ రెడ్డి చేసిన పాపాలు అన్నీ ఇన్ని కావు??.. రాష్ట్రవ్యాప్తంగా మీ అందరికీ తెలిసిన నగ్న సత్యాలు.. తనకు జన్మనిచ్చి రాజకీయాల్లోకి తీసుకొచ్చిన తన తండ్రిని శవాన్ని అడ్డుపెట్టుకొని. పదవి కోసం ఎంత నాటకం ఆడాడో అందరికీ తెలిసిన విషయమే ఇది వాస్తవాలు.తనకు జన్మనిచ్చిన కన్నతల్లిని కనికరం లేకుండాఇంటిలోని తరిమేసిన ఓ దుర్మార్గుడి నటన మీ అందరికీ తెలిసిన బాగోతమే...తన రక్తం పంచుకోని పుట్టిన సొంత చెల్లి. జగన్ జైల్లో ఉన్నప్పుడు., వైసిపి పార్టీ కోసం రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీ కోసం కష్టపడినటువంటి మహిళ తన చెల్లి షర్మిలను.. నానా మాటలతో చిత్రహింసలు గురిచేస్తూ... కట్టుకున్న చీర ని అడ్డుపెట్టి తెలుగుదేశం పార్టీతో పోల్చాడని రాజేష్ గుర్తు చేశారు.చెల్లి పసుపు చీర కట్టుకుందని... నానా హింస పెట్టిన దుర్మార్గ జగన్. ఇది మీ మహిళా లోకానికి కొత్తగా చెప్పనవసరం లేదు... ఇది మీకు తెలిసిన సినిమా నే... తనకు జన్మనిచ్చిన తల్లిని తనతో రక్తం పంచుకొని పుట్టిన చెల్లి మహిళలను.. గౌరవ్ ఇవ్వలేని ఈ దుర్మార్గుడు మీకు ఇంకా ఆయన బాగోతం తెలుసుకోలేక ఈ పార్టీలో ఉన్న మహిళా సోదరీ సోదరీమణులు ఎందుకింత తపన పడుతున్నారని రాజేష్ ప్రశ్నించారు. వైయస్సార్సీపి పార్టీ నాయకులు మాట జారింది మహిళలను.. అనరాని మాట్లాడింది మహిళలను.. అటువంటి పార్టీలో మీలాంటి తోటిమహిళలను కించపరుస్తుంటే??? అటువంటి దుర్మార్గులను అరెస్టు చేసి మహిళలకు సమాజంలో గౌరవం పెరిగే విధంగా మీకు మీరే మహిళలకు అండగా నిలవాలి తప్ప"".. ఏదో ఎప్పుడో చిన్న పార్టీ పదవి ఇస్తాడని???... అలాంటి దుర్మార్గుడు దగ్గర మెప్పుకోసం.. మహిళా సమాజాన్ని మీకు మీరే కించపరచుకోవడం ఎంతకీ న్యాయము ఆలోచించండి సోదరి సోదరీమణులారా.. మహిళ లోకాన్ని కించపరిచినట్టు ఈ విధంగా మాట్లాడిన వాళ్లకు శిక్ష పడే వరకు మీరు కూడా కృషి చేయండి""... దుశ్శాసనులు మహిళలను దారుణంగా అవమానిస్తూనే ఉన్నారు .అటువంటి వాళ్లను మీరు కూడా ఖండించండి.. ఈరోజు మహిళలను వాళ్ళు అన్నారు. రేపు మన పార్టీలోనే మనల్ని ఇంకొకళ్లు అంటే ఎలా ఆలోచించండి"" అలాంటి దుర్మార్గులకు శిక్ష పడేలాగా పోరాడండి... మీ మహిళల హక్కులను కాపాడుకోండి.. రాజకీయ పార్టీలను కులాలతో కాకుండా సమాజంలో మహిళలంతా ఐకమత్యంగా ఉండండి.... మీ అన్నలాంటివాణ్ణి చెబుతున్న అంటూ దళిత రత్న.. పి రాజేష్ మహిళలకు హితవు పలికారు.

## వైభవంగా అభివృద్ధి పథకాలు: విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, 11 జూన్ 2025న రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని మూడు నియోజకవర్గాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. సెంట్రల్, పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో రూ. 1,184 లక్షలకుపైగా విలువగల మొత్తం 33 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో భాను నగర్, మధురానగర్, దేవినగర్, వినాయకనగర్, గుణదల వంటి ప్రాంతాల్లో కొత్త నీటి సరఫరా పైపులు, పేవర్ రోడ్లు, హాట్‌మిక్స్ రోడ్లు, డ్రైనేజీలు, అలాగే ఎంప్లాయిస్ లేఅవుట్ ప్రాంతాల్లో రబ్బిష్ రోడ్లు నిర్మాణాలు . సుమారు రూ. 836 లక్షల విలువైన ఈ పనులు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచే దిశగా అనేక మార్గాల్లో ప్రయోజనాలు కలిగించనున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా మహేశ్వరావు గారు పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సుమారు 73 లక్షల 52వ డివిజన్ ప్రాంతంలో పాత పైపుల మార్పులు, కొత్త హెచ్ డి పి ఈ మరియు జి ఐ వాటర్ పైపులైన్లు, 43వ డివిజన్‌లో హెచ్ బి కాలనీలో కళ్యాణ మండపం సమీపంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టబడ్డాయి. ఈ పనులకు మూడున్నర కోట్ల రూపాయల ఖర్చు మంజూరు అయ్యాయి.తూర్పు నియోజకవర్గంలో గద్దె రామ్మోహన్ శంకుస్థాపనలు జరిపిన పనుల్లో కృష్ణలంక, శ్రీనివాస నగర్, భరతీనగర్ వంటి ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, పార్కు ప్రాంతాల అభివృద్ధి, బిల్డింగ్ నిర్మాణం మొదలైనవి ఉన్నాయి. ఈ పనుల కోసం మొత్తం రూ. 248 లక్షల వ్యయం అంచనా వేశారు.



## 44వ డివిజన్ లో రు.15 లక్షలతో మూడు సిసి రోడ్ల నిర్మాణం

**నిర్మాణ పనులను ప్రారంభించిన 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి**



**విజయవాడ పశ్చిమ జూన్ 11: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 44 వ డివిజన్ లోని యద్దనపూడి వారి వీధి, భారత్ గ్యాస్ కంపెనీ సందులో మూడు రోడ్లను సిసి రోడ్లుగా నిర్మించేందుకు 15 లక్షల రూపాయల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందని 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. బుధవారం మూడు రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ రత్నకుమారి కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ 44వ డివిజన్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా స్థానిక పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మార్గదర్శకత్వంలో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. తమ డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. డివిజన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తాము అహర్నిశం కృషి చేస్తున్నట్లు రత్నకుమారి వివరించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన జరుగుతోందని కొనియాడారు. 44 డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం తాము కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నరహరిశెట్టి నరసయ్య, శ్రీనివాస్, రెడ్డి, నాగరాజు, చిట్టూరి రాఘవరావు, ఎమినిటీస్ సెక్రటరీ హర్షిత ,కాంట్రాక్టర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో మహిళలపై దాడి!

***దాడి చేసిన వైసిపి సైకోలను వెంటనే అరెస్ట్ చేయాలి***
***టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్***



**అమరావతి జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) :** ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ పేటీఎం బ్యాచ్ సైకోలు రాళ్లతో దాడి చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పొదిలిలో మహిళలపై వైసిపి సైకోలు దాడి చేయడం సిగ్గుచేటని మహిళలపై జగన్ కు ఎందుకు విద్వేషం అని ఆయన ప్రశ్నించారు. జగన్, భారతిలు మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైసిపి సైకోలు మహిళలపై రాళ్లతో దాడి చేసిన వైసీపీ సైకోలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన ప్రకాశం జిల్లా పోలీస్ అధికారులను కోరారు. మహిళలపై జరిగిన రాళ్ల దాడిపై జగన్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వాలి

**ఏపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కు వినతి పత్రం**



**ఇబ్రహీంపట్నం జూన్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):** అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, నూతన అక్రిడేషన్ కార్డ్స్ వెంటనే మంజూరు చేయాలనీ కోరుతూ ఏపిడబ్ల్యూజెఎఫ్ మైలవరం నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్ కార్డ్స్ మంజూరు చేయాలనీ జర్నలిస్టులు నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ సాయి మహేష్ కు అందజేశారు.జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిస్కారం చేయాలనీ ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఏపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఏంతో కాలం నుంచి జర్నలిస్టులుగా పని చేస్తున్న ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని, అద్దె ఇళ్లలో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులకు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డ్స్ పొడగింపు చేయడం వల్ల నూతనంగా చాలా మంది అర్హత ఉన్న కార్డ్స్ పొందలేని పరిస్థితి ఉందని, ప్రభుత్వం వెంటనే అక్రిడేషన్ కమిటీనీ ఏర్పాటు చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతనంగా మంజూరు చేయాలనీ కోరారు. ప్రజా సమస్యలపై వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు కల్పించాలని, జీవిత, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తూ పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఏ. బాబు, అడపా శివ, సత్య, బొమ్ము గోపి, మేకల భాను, సీ హెచ్ రాంబాబు, సల్మాన్, ఎస్.నాగరాజు, సీ హెచ్ మురళి, ఎం. రాఘవులు, దాసి ప్రతాప్, ఎం. రమేష్, వి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి రైతులే పునాదిరాళ్ళు

**జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా**




**ఇబ్రహీంపట్నం జూన్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి):**వ్యవసాయ ప్రధానమైన మన ఎన్ టి ఆర్ జిల్లాలో తొలకరిలో తొలిగా మరీ ముఖ్యంగా దుక్కికి శ్రీ కారం చుట్టే ఎంతో ముఖ్యమైన ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం నాడు జిల్లా కలెక్టరు డాక్టర్ జి లక్ష్మీశా ఆధ్వర్యములో ఇబ్రహీంపట్నం మండలము జూపూడి గ్రామములో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చినట్లైతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు రైతుకు కొంత లాభసాటిగా ఉంటుందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు చేతుల మీదుగా 80% రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు.రామినేని రాజా మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత జూపూడి గ్రామ సర్పంచ్ మరియు ప్రజాపతినిధులు ,పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ,డి. శైలజ, మండల వ్యవసాయ అధికారిణి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి- ఆగిరిపల్లి ఎస్సై.



**ఆగిరిపల్లి, జూన్ 11(వార్త ప్రభ ):** ఏలూరు జిల్లా, స్థానిక ఆగిరిపల్లి మండల పరిధిలో సింగన్నగూడెం సమీపంలో బుధవారం సాయంత్రం ఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలను రికార్డులు పరిశీలించి, ద్విచక్ర వాహనము నడిపేటప్పుడు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని సందర్భంగా తెలియజేశారు. వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు.అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. "వేగం వద్దు – ప్రాణం ముద్దు" అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనాలు మైనర్ లను తమ వాహనాలు ఇవ్వద్దని, ప్రమాదాలు జరుగుతాయని,చట్టరీత్యా వాహనదారులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు నేరాలను నివారించడానికి దోహదం చేస్తుందని ఎస్సై శుభ శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటువంటి ప్రయాణాన్ని చేసి సురక్షితముగా గమనిస్తానాన్ని చేరాలని ఆగిరిపల్లి ఎస్సై శుభ శేకర్ వాహనదారులకు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయివేట్ స్కూల్ వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు

**చిన్నారుల చిరునవ్వులకు చిరునామాగా అంగన్వాడి కేంద్రాలు : అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి**




**కుత్బుల్లాపూర్, జూన్ 11 (వార్తాప్రభ) :** ప్రయివేట్ స్కూల్ వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు అని, చిన్నారుల చిరునవ్వులకు చిరునామాగా అంగన్వాడి కేంద్రాలు నిలుస్తున్నాయని, ప్రయివేట్ స్కూళ్లకు పిల్లలను పండించడం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడటమే తప్పా సక్రమమైన విద్య అందదని, చదువు, పోషకాహారంతో పాటు ఆరోగ్య సంరక్షణ అంగన్వాడీల ద్వారా అందిస్తున్నామని,బడి ఈడు పిల్లలను అంగన్వాడి బడిలో చేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండలం, బాచుపల్లి సెంటర్ 2, రాజీవ్ గాంధీ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 1 అంగన్వాడి సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి బడిగంట కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శారద సూపర్వైజర్ రేణుక ఆదేశాల మేరకు అంగన్వాడి సెంటర్ లో ఉన్నటువంటి పిల్లలందరికీ అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ నుంచి వచ్చేటువంటి బాలామృత్, పాలు, గుడ్లు సమయానికి అందిస్తున్నామని తెలిపారు. పిల్లలకు చదువు ఆటపాటలతో పాటు ఆహారం ముఖ్యమని అన్నారు. అమ్మ ఒడి లాంటిదే అంగన్వాడీ బడి అని, పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకనేందుకు రంగు రంగుల బొమ్మలు, కథల పుస్తకాలు, ఆట వస్తువులు, పిల్లల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఆట పాటలతో కూడిన విద్యతో పాటు పిల్లల ఆరోగ్యం కొరకు ప్రతిరోజు పిల్లలకు ఉచితంగా ప్రొద్దున గుడ్డు మధ్యాహ్న భోజనం,సాయంత్రం స్నాక్స్ అందజేస్తామని అన్నారు. కార్పొరేట్ ప్రీస్కూళ్లకు దీటుగా అంగన్వాడీలు పనిచేస్తున్నాయని, అన్నారు. మన దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లోనే ఉందని, అందుకే వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందన్నారు. అంగన్వాడీల బలోపేతం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంగన్వాడీ లబ్ధిదారులకు మరిన్ని పోషకాలను అందిస్తామని వెల్లడించారు. బస్తి మహిళలు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతరాళ్లకు రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి సెకండ్ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో పాలు, గుడ్లు తీసుకుంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ మౌనిక, స్థానిక మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట జూన్ 11 (వార్తప్రభ)** ప్రకృతి చల్లగా చూసి, ఈ ఏడాది వానలు బాగా పడాలని, రైతులు సాగు చేసిన పంట దిగుబడులతో వారి ఇంటా సిరిసంపదలు నిండాలని కోరుకుంటూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యఏరువాక పౌర్ణమి సందర్భంగా తక్కెళ్ళపాడు గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని పూజ నిర్వహించి, వృషభలకు అలంకరణ పూజ నిర్వహించే దున్నకం మొదలుపెట్టారు. జంతు భరణానికి కీలక పవిత్ర స్థానం కలదని మనుషులతో పాటు జంతువులకు సమాన ప్రాథమిక గల జీవన విధానం మనదని తెలియజేశారు. నీటి ఎద్దడి పశుగణనానికి ఇబ్బంది కలగకుండా పశువుల నీటితొట్టి నిర్మాణాలు ఉపాధి హామీ పథకం తరుపున చేపట్టడం జరిగింది. పశువుల నీటి తొట్టి లను ప్రారంభిస్తూ ఇంకా అవసరమైన చోట చేపట్టాలని సూచించారు. చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించి ఆవరణలో మొక్క నాటి మొక్కల ప్రాధాన్యతను చాటి చెప్పారు.ఈ కార్యక్రమం లో చెరుకూరు రాజేశ్వరరావు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, కానూరు కిషోర్, ఎంపీడీవో నితిన్, గద్దె రాజ్యలక్ష్మి, అగ్రికల్చర్ ఏడి భవాని, వైస్ ప్రెసిడెంట్ కృపారావు మరియు గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి..

**- వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు**
**- చిరుజల్లుల నడుమ యోగాతో తడిసి ముద్దయిన నదీ తీరం**
**- మెగా ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన యోగా ప్రియులు**
**- జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై వెల్లువెత్తిన ప్రశంసలు**
**- వినూత్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా ముందుంటోందని అభినందనలు**



**విజయవాడ జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)** బుధవారం తొలి జాము నుంచి చిరు జల్లులు సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులపై వెయ్యిమంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు.

**కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు: న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్**



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు.

**విజయవాడ ప్రజలు చైతన్యవంతులు: ఎంపీ కేశినేని శివనాథ్**

విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. ఇదేవిధంగా గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో భాగం కావాలని ఎంపీ శివనాథ్ పిలుపునిచ్చారు.

**ఐక్యతకు, సమష్టి కృషికి ప్రతీక ప్రపంచ రికార్డు: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**

ఆహ్లాదకర వాతావరణంలో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర–2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు.

**యోగాంధ్రలో అగ్రస్థానంలో ఎన్టీఆర్ జిల్లా: జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా**

యోగాంధ్రలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని కృష్ణా తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న ఎన్టీఆర్ జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీమ్ ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు, ప్రజలు ప్రతిఒక్కరికీ దక్కినట్లు తాను భావిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో యోగాచరణలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నా ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. కృష్ణమ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అమరావతి బోటింగ్ క్లబ్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, ఈషా ఫౌండేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరిచాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్.



**: ముదినేపల్లి జూన్ 11 (వార్త ప్రభ)** ఏలూరు జిల్లా,ముదినేపల్లి వి.కన్వెన్షన్ హాల్ లో కైకలూరు నియోజకవర్గ స్థాయి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు,అధికారులు."ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొన్న కైకలూరు నియోజకవర్గం పరిధిలోని అధికారులు."ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు.వ్యక్తిగత, సామాజిక సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ప్రజలు వివరించిన సమస్యలను ఓపికతో ఆలకించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ప్రజల నుంచి వినతుల రూపంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు.

**డివిజన్ లో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర**



**శేరిలింగంపల్లి,జూన్ 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్‌లో నెలకొన్న సమస్యలు,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా జిపిఆర్ఏ క్వార్టర్స్,ఖాజాగూడ, రాయదుర్గం ప్రాంతాల్లో పలు సమస్యలను పరిశీలించారు.ప్రథమంగా,జిపిఆర్ఏ క్వార్టర్స్‌లోని నర్మదా అపార్ట్‌మెంట్స్ సెల్లార్‌లో గత వర్షాకాలంలో నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో,శాశ్వత పరిష్కారంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌ను గంగాధర్ రెడ్డి కోరారు. అనంతరం ఖాజాగూడ చెత్త డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు అనారోగ్య హానికరంగా మారిన నేపథ్యంలో,దాన్ని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఖాళీగా ఉన్న క్రీడా మైదానాన్ని చదును చేసి యువతకు క్రీడల అవకాశాలు కల్పించాలని కోరారు.రాయదుర్గం బస్తీల్లో అవసరమైన సీసీ రోడ్లు,డ్రైనేజీ మరియు వాటర్ పైప్ లైన్ల కోసం ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ప్రశాంతి,ఎస్ఇ శంకర్ నాయక్,హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి,డీఈ విశాలాక్షి,ఎలక్ట్రికల్ డీఈ లక్ష్మీ ప్రియ,టౌన్ ప్లానింగ్ అధికారులు రామకృష్ణ,జీషణ్,ఎంటమాలజీ ఏఈ తనూజ,స్థానిక నేతలు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో కోరుకొల్లు గ్రామం నుండి పలువురు చేరికలు



**కలిదిండి జూన్ 11 (వార్త ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, కోర్కొల్లు గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ సమక్షంలో రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చన్నంశెట్టి చక్రపాణి ఆశీస్సులతో మరియు కోరుకొల్లు మాజీ సర్పంచ్ జనసేన పార్టీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురపు రాజబాబు,జనసేన కలిదిండి మండల అధ్యక్షులు బెల్లంకొండ బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న చన్నంశెట్టి విఆర్ విజయ భాస్కర్ (హైకోర్టు అడ్వకేట్), చెన్నంశెట్టి వెంకటరాజు, అందె రాము, నూకల శ్రీనివాసరావు, చలమలశెట్టి బాలాజీ,వలవల శ్రీనివాస్, పూసల బాలాజీ, బోయిన సాయిబాబు, చలమల శెట్టి సాయినాథ్ తదితరులు చేరికల అనంతరం జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు అత్యంత ఆప్తులు మరియు రాజకీయ కార్యదర్శి, శాసనమండలి సభ్యులు పి హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు డైనమిక్ లీడర్ జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుని మరియు తదితర పెద్దలను కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# తహసిల్దార్ కార్యాలయంను సందర్శించి, రికార్డు లను తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి

**ములుగు, జూన్ 11 (వార్త ప్రభ)**ములుగు జిల్లా గోవిందరావు పేట తాహసిల్దార్ కార్యాలయంను సందర్శించి, రికార్డు లను తనిఖీ చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క... ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# 14న ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలని నిరసన

● సిపిఐ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి..




**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని, ముంపుకు శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 14న విజయవాడ -ధర్నాచౌక్‌లో చేపట్టే నిరసనకు బుడమేరు పరివాక ప్రాంతాల రైతులు, గ్రామాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక ఏలూరు రోడ్డులోని సిపిఐ సెంటర్‌లోని కార్యాలయంలో సిపిఐ సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సభ్యులు డి.రామకృష్ణలతో కలసి నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఇటీవల బుడమేరు ముంపుకు గురి అయినప్పుడు గుడివాడ నియోజవర్గంలోని నందివాడ మండలంలో గండ్లు పడిన అరిపిరాల, జనర్ధనపురం, ఓగిరాల, చినలింగాలలో బుడమేరు గట్టు బలహీనంగా ఉండడంతో ఎన్నో పంటలు, చేపల చెరువులు దెబ్బతిన్నయన్నారు. బుడమేరు ప్రవహం వల్ల ఒద్దులమేరక, రామాపురం, పెదలింగాల, చినలింగాల, పుట్టగుంట, జనార్ధనపురం, అరిపిరాల, పోలాసివారి పాలెం, చేదుర్తిపాడు గ్రామాలు ముంపు బారిన పడ్డాయన్నారు. ప్రజలకు ఎంతమంది దాతల సహాయంతో అహారం అందించడం కూడ జరిగిందని గుర్తు చేశారు. దీనికి ప్రధాన కారణమైన బుడమేరు వాగులు పొంగి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా, ఏలూరు జిల్లాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడ్డరన్నారు. బుడమేరులోని ఆక్రమణలు తొలగించి, ఆధునీకరించి, ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని కోరుతూ ఈ నెల 14న విజయవాడలో జరిగే నిరసన దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రాము

● ఘనంగా గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.. కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కూటమి శ్రేణులు..





**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా.. కూటమి ప్రభుత్వంలో తామంతా కలిసికట్టుగా ముందుకు తాగుతున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయాలనుకునే ప్రతి ఒక్కరికి నా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ప్రాంగణంలో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ముందుగా చైర్మన్ పొట్లూరి రవికుమార్, వైస్ ఛైర్మన్ కూనపురెడ్డి కళ్యాణకృష్ణ ఇతర సభ్యులచే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల మంచి కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పనిచేసేవారికి పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రాంతాలవారీగా అందరినీ కలుపుకొని ఏకాభిప్రాయంతోనే పార్టీ కమిటీలు వేస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సమస్యల తీవ్రతను బట్టి రైతాంగ సమస్యలను ప్రశ్నించేలా మార్కెట్ కమిటీలు ముందుకు సాగాలని ఎమ్మెల్యే రాము సూచించారు. కూటమి ప్రభుత్వం ఇలాగే సాగుతూ మరో 20 ఏళ్లు కచ్చితంగా అధికారంలో ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రాము, మరియు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే రాము నాయకత్వంలో రైతాంగ శ్రేయస్సుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము, చైర్మన్ రవి కుమార్, మరియు ఇతర సభ్యులను కూటమి నాయకులు, మండల ప్రజలు, శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, సాయన పుష్పవతి, వల్లభనేని వెంకటరావు, వల్లభనేని బాబురావు, జంగం మోహనరావు, కొతవరం బాబురావు, జనసేన జిల్లా నాయకులు పేర్ని జగన్, సంబంధిత శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, మండల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# కంచల గోకులం షెడ్డు ప్రారంభోత్సవం...



**నందిగామ,జూన్ 11 (వార్తాప్రభ) :** మండలంలోని కంచల గ్రామంలో నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆశీస్సులతో లబ్ధిదారుడు రామిరెడ్డి రామారావు గోకులం షెడ్ అంచనా విలువ రూ 2,32,000 అక్షరముల రెండు లక్షల ముప్పది రెండువేలతో కూడిన షెడ్డును బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు తంగరాల సౌమ్య నందిగామ నియోజకవర్గానికి అత్యధికంగా గోకులం షెడ్ల నిర్మాణం కొరకు తీసుకువచ్చిన సౌమ్య గారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. అతి త్వరలో గోకులం షెడ్లకు డబ్బులు వస్తాయని సంబధిత అధికారులతో మాట్లాడానని సౌమ్య గారు చెప్పారని వీరాస్వామిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, పి. నాగకృష్ణ ,జరపన శివరామకృష్ణ, మందడపు వెంకట్రావు, పి.వేణు ,మల్లెల నరసింహారావు, రామిరెడ్డి వీరరాఘవయ్య, రామిరెడ్డి కొండ, శ్రీనివాస రావు ,మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ముకూరి కృష్ణ పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో ఎస్సై సురేష్ వాహనాలు తనిఖీలు



**హనుమాన్ జంక్షన్,జూన్ 11 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో ఎస్సై సురేష్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. విజయవాడ రోడ్డు, నూజివీడు రోడ్డు, గుడివాడ రోడ్డు ల్లో ఆటో డ్రైవర్లు రోడ్డుకు అడ్డంగా ఆటోలో నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆటో పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ లను తనిఖీ చేసి జరిమానాలు విదరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డుకు అడ్డంగా ఆటోలను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుని ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని దానివలన ట్రాఫిక్ నిలిచిపోతుందని అన్నారు. ఆటో డ్రైవర్లు వారికి ఒక స్థలం కేటాయింపు చేసుకొని అక్కడ మాత్రమే ఆటోలు నిలపాలని లేనియాడాలా జరిమానాలు తప్పవని అన్నారు. అదేవిధంగా ఆటో కి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

# టిడ్కో గృహా లబ్ధిదారులు 30 లోపు మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి..



**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** పురపాలక సంఘమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే అమలు చేయబడిన టిడ్కో గృహములు పిఎంఏవై (జి+3) పథకంలో భాగంగా మల్లెయపాలెం పరిధిలోగల టిడ్కో గృహ సముదాయముల యందు ఇప్పటికే ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అందజేసిన 2792కి గాను ఇప్పటికే 500 లబ్ధిదారుల ఇళ్ల మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ చేపించడం అయినది. ఇంకను 2292 మంది లబ్ధిదారులు తమ ఇంటికి బ్యాంకు లోను మంజూరు అయినను మార్ట్‌గేజ్ చేపించి ఉండలేదు. అదేవిధంగా కొంతమంది లబ్ధిదారులు ఇంకను తమ ఫ్లాట్ ను రిజిస్ట్రేషన్ చేపించి ఉండలేదు. ప్రస్తుతం సదర్ లబ్ధిదారుల కోసం పురపాలక సంఘ కైకాల కళామందిరం నందు రిజిస్ట్రేషన్ మరియు మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ కొరకు ప్రత్యేక కౌంటర్లు లు ఏర్పాటు చేయబడినది. గత 15 రోజులుగా సుమారుగా 500 మంది మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారు. ఈ జూన్ నెలాఖరులోపు పెండింగ్ ఉన్న లబ్ధిదారులు మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్స్ పూర్తి చేసుకోవాలి. అదేవిధంగా రిజిస్ట్రేషన్ కానీ వారు మీరు కట్టవలసిన నగదు మొత్తాన్ని కట్టి రిజిస్ట్రేషన్ చెప్పించుకోవలసినదిగా కోరడమైనది. ఎవరు అయితే మార్ట్‌గేజ్ చేపించుకోలేదు వారిపై ఇప్పటికే బ్యాంకు లోన్ మంజూరు చేసిన బ్యాంకు వారు సదరు లబ్ధిదారులపై చర్యలు తీసుకుంటాము అని పలుమార్లు మున్సిపల్ కార్యాలయంనకు తెలియజేశారు. కావున ఈ జూన్ నెలాఖరు లోపు మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవలసి ందిగా కోరుతూ సదరు రిజిస్ట్రేషన్ కి సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ నందు శ్రీనివాస్ (జి2) - 77021 54111 క్లర్కు వారిని మరియు పురపాలక సంఘం నందు మెప్మా విభాగంలో బసవేశ్వర రావు, సిఎంఎం - 79016 10185 లను సంప్రదించగలరు.

# గత పాలనలో నష్టపోయిన ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే రాము

● రూరల్ మండలంలో కోటి 9 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న సి.సి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే..

● కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో మండలంలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు..






**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** కూటమి ఐదేళ్ల పాలనలో కష్టపడి పనిచేసి వైకాపా హయాంలో నష్టపోయిన ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలో కోటి 9 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లను ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా చౌటపల్లి గ్రామంలో రూ.26 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆరు సి.సి రోడ్లకు.. దొండ పాడు గ్రామంలో రూ. 53 లక్షలతో నిర్మితమైన 13 సి.సి రోడ్లకు, లింగ వరం గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మితమైన 8 సీసీ రోడ్లను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రారంభోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు గ్రామ గ్రామాన పూర్ణకుంభం, గజ మాలలు, మేళతాళాలతో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రారంభోత్సవాల అనంతరం ఆయ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో గుడివాడ రూరల్ మండలంలో 12 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలియచేశారు. రాబోవు నాలుగేళ్లలో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతానన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే.. ప్రజల కోసం గుడివాడ ప్రజావేదిక కార్యాలయం ఎప్పుడూ అందుబాటులోనే ఉంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోకపోయిన గుడివాడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందని, గుడివాడలో పరిస్థితులను మార్చి ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. రోడ్ల ప్రారంభోత్సవాల కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, ఎండిఓ విష్ణు ప్రసాద్, మండల టిడిపి నాయకులు సుబ్బారావు, వంశీ, చీకటి శేషగిరి గొర్రె రంగ, ఇస్సాకు, మధిర సుబ్బారావు, కంచర్ల రవికుమార్, సురేష్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, చౌటపల్లి, దొండపాడు, లింగవరం గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# మూన్నాళ్ళ ముచ్చటే....!

● జి.కొండూరు-అత్కూరు గ్రామాల మధ్య రహదారి లో అధ్వానంగా బిటి ప్యాచ్ వర్క్

● వెల్లటూరు-కుంటముక్కల లింక్ రోడ్డు ప్యాచ్ వర్క్ లోనూ నాణ్యత డొల్ల




**జి.కొండూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారుల కు సంబందించిన ప్యాచ్ వర్క్ లు గుత్తేదారులు నాసిరకంగా వేశారు. జి.కొండూరు-అత్కూరు గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారి లో 3నెలల క్రితం వేసిన బిటి ప్యాచ్ వర్క్ మూన్నాళ్ళ ముచ్చటే అయ్యింది. ఆత్కూరు చెరువు వద్ద ప్యాచ్ వర్క్ చేసిన చోట రహదారి ధ్వంసం అయ్యింది. ఇక్కడ గుంతలు ఏర్పడటంతో వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే



కుంటముక్కల-వెల్లటూరు లింక్ రోడ్డులో వారం క్రితం వేసిన బిటి ప్యాచ్ వర్క్ పనులు నాసిరకంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్యాచ్ వర్కులు కావడంతో స్థానిక ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలేక పనుల్లో నాణ్యత కొరబడిందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్యాచ్ వర్క్ ల్లో నాణ్యత ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# రేపటి నుంచి పాఠశాల లు పున:ప్రారంభం - ఎం.ఈ. ఓ. రవీంద్ర



**పెనుగంచిప్రోలు, జూన్ 11 (వార్తాప్రభ) :** జూన్ 13, గురువారం నుండి పాఠశాలలు ప్రారంభంకానున్నాయి. మండలం లోని మొత్తం 33 పాఠశాల లకు "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" కిట్లను పంపిణీ చేయడమైనది. యూనిఫాం మరియు షూస్ రావలసి ఉన్నవి. ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు సన్న బియ్యం తో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" అందించడానికి బియ్యం,రాగి పిండి,బెల్లం, చిక్కీలు, కోడి గుడ్లు సరఫరా చేయడమైనది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, గ్రామస్థులు, ఎస్ ఎం సి సభ్యుల సహకారంతో పాఠశాలలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచాలని, విద్యార్థులకు మొదటి రోజే వారితో పాటు ప్రజా ప్రతినిధుల సమక్షంలో విద్యార్థి మిత్ర కిట్లను, పంపిణీ చేయవలెను. ఆయాలచే పాఠశాలలు పరిశుభ్రంగా చేయించాలని, మధ్యాహ్న భోజన ఏజెన్సీ లచే సకాలంలో మెను ప్రకారం రుచకరమైన భోజనం గ్యాస్ ఉపయోగించి తయారు చేయించాలని, కొత్త పాఠశాల ల రూపకల్పన ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎం ఈ ఓ డి.రవీంద్ర తెలిపినారు.

# ఎమ్మెల్యే కొలికపుడి ఆదేశాలతో ముళ్ళపొదలు తొలగింపు



**తిరువూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** స్థానిక నాలుగో వార్డు తొకపల్లి రోడ్డుకు ఇరువైపులా దట్టమైన ముళ్ళు పొదలతో పాదచారులు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో వార్డ్ కౌన్సిలర్ పాలెం రమాదేవి సమస్యను చైర్మన్ కోలికపోగు నిర్మల దృష్టికి తీసుకెళ్లగా సదరు విషయం ఎమ్మెల్యే కొలికిపుడికి తెలియపరిచి వారి అదేశాల మేరకు వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ కోలికపోగు నిర్మల, వార్డ్ కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్, మూడు దుర్గారావు, పాలెం గోపాలరావు పాల్గొన్నారు.

# నేడు రాజ్య సభ సభ్యులు సాన సతీష్ బాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ : వాసిరెడ్డి ఏసుదాసు పిలుపు

**కాకినాడ రూరల్,జూన్ 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహిస్తుందని,ఈ ఉత్సవంలో భాగంగా రేపు కాకినాడ రూరల్ మండలంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి ఏసు దాసు తెలిపారు. ఈ ర్యాలీ గురువారం ఉదయం 9.30 గంటలకు కొప్పవరం గ్రామంలో గల రాజ్యాసభ సభ్యులు సానా సతీష్ క్యాంపు కార్యాలయం వద్ద కేకు కటింగ్ నిర్వహించే విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ అచ్చంపేట, సర్పవరం జంక్షన్లో కేక్ కటింగ్ చేసి అనంతరం వలసపాకల,ఆర్.టి.ఓ ఆఫీస్ రోడ్డు మీదుగా నాగమల్లి తోట జంక్షన్ మీదుగా తిరిగి సర్పవరం జంక్షన్ చేరుకొని అక్కడ నుండి సర్పవరం గ్రామం, పనసపాడు మీదుగా తిరిగి కొప్పవరం గ్రామంలో గల రాజ్యసభ సభ్యులు సానా సతీష్ క్యాంప్ కార్యాలయానికి చేరుకొవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు.

# మహిళలను శంకరజాతిని సంబోధించిన సజ్జలను అరెస్టు చేయాలి..

● ఎనలిస్ట్ కృష్ణంరాజు వెంటనే అరెస్ట్ చేయాలి..... ● మహిళలకు జగన్ రెడ్డి భారతి రెడ్డిలు క్షమాపణ చెప్పాలి... ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్... .

**అమరావతి,జూన్ 11 (వార్తాప్రభ) :** అమరావతి రాజధాని మహిళలను సంకరజాతి అంటూ మహిళలను కించపరిచే విధంగా వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు మహిళలను సంకరజాతి అన్న సజ్జలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆయన డీజీపీకి ఫిర్యాదు చేశారు అమరావతి లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సాక్షి ఎనలిస్ట్ కృష్ణంరాజు మహిళలపై చేసిన వ్యాఖ్యలపై జగన్ రెడ్డి భారతి రెడ్డిలు ఇప్పటివరకు నోరు తెరవకపోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు సజ్జల రామకృష్ణరెడ్డి కృష్ణంరాజులు మహిళలపై చేసిన వ్యాఖ్యలు తప్పని జగన్ రెడ్డి భారతి రెడ్డిలు ఎందుకు చెప్పలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు సభ్య సమాజం తలదించుకునేలా సంస్కారహీనంతో చిల్లర మాటలు మాట్లాడే నేతలు రాజకీయంగా కనుమరుగవుతారని ఆ పార్టీలు అంతరించిపోవడం ఖాయమని ఆయన అన్నారు ఐదేళ్లు గత జగన్ పాలనలో పుట్టలో నుంచి పాములు బయటకు వచ్చినట్టు వైసిపి నేతల కుంభకోణాలు రోజుకొకటి బయటికి వస్తున్నాయని ఆయన విమర్శించారు మద్యం కుంభకోణం ఏపీపీఎస్సీ కుంభకోణం భూముల కుంభకోణం ఇసుక అక్రమాలు వైసిపి నేతల అరాచకాలు వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నీ జాతి నీచంగా మాట్లాడుతున్నారని తలదించుకునేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు వైసీపీ నేతలు కనీసం పశ్చాతాపం వ్యక్తం చేయకుండా నియంత్రత్తంతోనే ఇదే దారిలో మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు జాతీయ మహిళా కమిషన్ సైతం కృష్ణంరాజు మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన అన్నారు జగన్ రెడ్డి మాత్రం నోరు మెదపకపోవడం దేనికి సంకేతం అన్నారు? మహిళలపై కనీస గౌరవం లేకుండా మొన్న రాష్ట్ర మహిళను వేశ్యలతో పోల్చారని నిన్న సంకరజాతితో పోల్చిన వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి సంఘవిద్రోహ శక్తిగా మారాడని ఎవరు కళ్ళల్లో ఆనందం చూడటానికి ఇటువంటి వ్యాఖ్యలు సజ్జల చేశాడని ఆయన ప్రశ్నించారు నిరసనలు తెలుపుతున్న వారంతా సంకరజాతి వారు



పిచాచులు రాక్షసులని నోరు పారేసుకుంటున్న సజ్జలది మానవజాతి కాదా అనే అనుమానం వస్తుందన్నారు తాడేపల్లి పాలిష్ నుంచి వచ్చే కుక్క బిస్కెట్ల కోసం మహిళలు నాగవరం పరిచిన సజ్జల రామకృష్ణారెడ్డి అసలైన సంకరజాతి అని ఆయన అన్నారు రాష్ట్ర మహిళలను వేశ్యలతో పోల్చిన ఖండించని సజ్జలే సంకరజాతి అని ఆయన అన్నారు తల్లిని చెల్లిని మెడ పట్టి గెంటిన తాడేపల్లి పెద్దలది శంకరజాతి కాదా అని ఆయన విమర్శించారు కమిషన్ల కోసం కల్తీ మందులు వెక్కిరించి 30వేల మంది మహిళల తాళిబొట్లు తెంచిన వైసీపీ లిక్కర్ మాఫియా అనే సంకరజాతి అంటారని ఆయన విమర్శించారు వక్ఫ్ భూములు అన్యాక్రాంతం చేసి మైనారిటీలపై అక్రమ కేసులతోవేధించిన వైసిపి నేతలే సంకజాతి,అన్నారు రాష్ట్రంలో 27 దళిత పథకాలను 16 ఎస్టి పథకాలను 30 బీసీ పథకాలను 11 మైనార్టీ పథకాలను జగన్ రద్దుచేసి సంక్షేమ ఫలాలను దూరం చేసిన వైసీపీ నేతలే సంకరజాతులే అని ఆయన ప్రశ్నించారు పేదల రేషన్ బియ్యాన్ని మాయ చేసి విదేశాలకు తరలించిన వారు సెంటు పట్టా సెంటు పట్టాల పేరుతో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల భూములు లాక్కున్నవారు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా కమిషన్ తీసుకున్న వైసీపీ నేతలు సంకరజాతి కాదా అని ఆయన ప్రశ్నించారు సొంత బాబాయి హత్య కేసులో నిధులను కాపాడుతున్న వారిని గొడ్డలిపోటును గొడ్డలి పోటుగా ప్రచారం చేసిన వారిని సొంత చెల్లికి న్యాయం చేయలేని వారిని ఏ జాతి అని పిలుస్తారో చెప్పండి అని ఆయన అన్నారు వైసిపి హయాంలోహయాంలో కండ కావరంతో అధికార మదంతో వాడు వీడు నలుగుతాము చంపుతాము భూస్థాపం చేస్తాము అడ్రస్ లేకుండా చేస్తాము అని మాట్లాడిన వైసీపీ నేతలు ఏమని పిలుస్తారు చెప్పండి. వైసీపీ నేతలు వ్యవహరించిన తీరును వారు మాట్లాడుతున్న మాటలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు అందుకే రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు పరిమితం చేసిన ఇంకా జగన్కు వైసిపి నేతలకు సిగ్గు రాలేదని ఆయన విమర్శించారు తప్పు చేసిన వారికి చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరించిన వారందరికీ శిక్ష తప్పదన్నారు వైసీపీ నేతలందరు త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదని పాతర్ల రమేష్ అన్నారు

# గన్నవరం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

● ప్రభుత్వ నిబంధనల మేరకే మట్టి తవ్వకాలకు అనుమతులు ● మట్టి అక్రమాల ఆరోపణలపై ఆధారాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ● ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు




**గన్నవరం,జూన్ 11 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. నియోజకవర్గ నిరుద్యోగ యువ తకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నూతన పరిశ్రమలను స్థాపిం చాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు ఈరోజు ఉదయం గన్న వరం మండల పరిధిలో పర్యటించారు. గన్నవరం మండలం, సావార గూడెం గ్రామంలో రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 96 లక్షల వ్యయంతో అల్లాపురం గ్రామం నుండి పాలి టెక్నిక్ కాలేజ్ మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు మరియు దావాజీ గూడెం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన ఎన్.టీ.టి.ఎఫ్ కాలేజీ రోడ్డు లకు ఈరోజు ఉదయం స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు ప్రారంభో త్సవాలు జరిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడ లకు అదనంగా మరో రెండు పారిశ్రామిక వాడలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నారని వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే ఆర్థికంగా కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామల ప్రజల కోరిక మేర కు మాత్రమే చెరువు పూడిక తీత పనులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామ ప్రజల అవసరాల కోసమే మట్టిని వినియోగించుకోవాలని షరతులు విధించినట్లు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తి అని, చెరువుల పూడిక తీత ద్వారా వచ్చిన మట్టి ఆ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఉపయోగించుకోవా లని సూచించారు. చెరువుల్లో తవ్వకాలు నిర్వహించేవారు ఒక మీటరు కంటే ఎక్కువ లోతు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని, లారీల ద్వారా మట్టిని తరలించేందుకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మట్టి మీద వ్యాపారం చేసేందుకు తాను రాజకీయాల్లోకి రాలేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సర్వతోముకాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మట్టి అక్రమ త్రవ్వకాల ఆరోపణలపై స్పందిస్తూ ఆధారాలు ఉంటే సమర్పించాలని తప్పకుండా కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, దొంతు చిన్నా, గూడపాటి తులసీమోహన్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, కాసర్నేని రంగబాబు, బిజెపి నాయకులు కుమారస్వామి, కానూరు శేషు మాధవి మరియు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కలెక్టరు షాన్ మోహన్, ఎమ్మెల్యే పంతం నానాజీ




**కాకినాడ రూరల్,జూన్ 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పూర్తి అయిన పనులను ప్రారంభించు కోవడం, కొత్తగా మంజూరైన వాటికి శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు షణ్మోహన్ అన్నారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో భావనారాయణ స్వామి దేవస్థానం నుంచి వాడపల్లి సత్యనారాయణ చేను వరకు,అక్కడ నుంచి సత్తెమ్మ తల్లి గుడి వరకు,తుమ్మలపల్లి అమ్మిరాజు చేను నుంచి జాతీయ రహదారి 216 కాకినాడ బైపాస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.98 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు జిల్లా కలెక్టరు షణ్మోహన్ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదే శాల మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్త యిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పనులు పూర్తి అయ్యి ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న వాటిని ప్రారంభించు కోవడం, కొత్తగా మంజూరైన పనులకు శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు.ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా సుమారుగా 200 పనులను బుధవారం ఎమ్మెల్యే,ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహిస్తున్నమన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గాని సంబంధించి సర్పవరం ఆరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే దాదాపు రెండు కిలో మీటర్ల పొడవైన సీసీ రోడ్లు నిర్మాణం జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ..ఒక సంవత్సరం కాలంగా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిని పరుగులు పట్టించారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక సదు-పాయాలు కల్పించడం ద్వారా నేడు గర్వంగా ప్రజల్లోకి వెళ్ళగలు గుతున్నామని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గత సంవత్సర కాలంలో సుమారుగా 370 సీసీ రోడ్లు,ఇరిగేషన్ కాలవల పనులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక సహాయం సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని ఆయన తెలిపారు.అదేవిధంగా మీని గోకులాలు, పశువులకు నీటి తొట్టెలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రాముఖ్యంగా నేడు శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు ప్రఖ్యాతిగాంచిన భవనారాయణ స్వామి దేవస్థానానికి జాతీయ రహదారి అనుసంధానం చేసే ఉద్దేశంతో నిర్మాణం చేపట్టామన్నారు. భవిష్యత్తులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు ఎ. వెంకటలక్ష్మి,కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ రూరల్ మండలం తహశీల్దారు ఎస్-ఎల్ఎన్ కూమారి,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి


● పొందుగల గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవనం ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు




**మైలవరం,(పొందుగల),జూన్ 11 (వార్తాప్రభ) :** అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు వెల్లడించారు.మండలంలోని పొందుగల గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్ భవనాన్ని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో మరింత నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తుందన్నారు.మైలవరం నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించినట్లు తెలిపారు. అన్ని చోట్ల అంగన్వాడి కేంద్ర భవనాలను నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇస్లావతు ప్రసన్నారాణి, గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ,మైలవరం ఏ.ఎం.సి చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ, ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపివో కె. పుష్పలత, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు సుధాకర్, పోతురాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యమే అన్ని హక్కుల సాధనకు మహాబలం

-ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్).



**ఆగిరిపల్లి, జూన్ 11 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి గ్రామంలో పాత్రికేయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కార్యదర్శి నీలా వన వేంకటేశ్వర్లు( వేంకట్ ) మాట్లాడుతూ ఐకమత్య పోరాటంతోనే అన్ని హక్కులను సాధించేందుకు గొప్ప బలం చేకూరుతుందని అన్నారు. మహాకవి శ్రీశ్రీ చెప్పిన విధంగా పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప... అనే నినాదం అక్షరసత్యం అన్నారు. ప్రతి అంశంలోనూ పోరాడి విజయం సాధించాలన్నారు. ప్రతి పాత్రికేయుడు గొప్ప నాయకునిగా ఎదగాలని... అనేక సమస్యలు... సామాజిక రుగ్మతులపై పోరాడాలన్నారు. మన హక్కుల కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. అందుకోసం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఎల్లవేళలా ప్రతి పాత్రికేయునికి వెన్నంటి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాత్రికేయ వృత్తిలో ఏర్పడే ఒడిదుడుకులు... కష్టాలు... అధిగమించేందుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) వెన్నుతట్టి ప్రోత్సహిస్తుందన్నారు. అందుకోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని వివరించారు. పాత్రికేయ సహోదరులు అందరూ ఒకే తాటిపై నిలబడి ఐకమత్యాన్ని చాటి చెప్పాలన్నారు. త్వరలోనే ఆగిరిపల్లి మండలంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అందుకోసం ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# శ్రీ తిరుపతమ్మ దేవస్థానం లో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా ప్రారంభం



**పెనుగంచిప్రోలు, జూన్ 11 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా పానకం కావిళ్ళు ఆచార సాంప్రదాయ బద్దంగా గ్రామ శాలివాహనులతో అమ్మవారి దేవస్థానం నుండి ఘనంగా ప్రారంభమైనాయి, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యా నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్ బి హెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు ఆలయ ఈఈ రమా, సూపరింటెంట్ డి వి ఎన్ రాజు ఏఈ ఎన్ రాజు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ గ్రామ ప్రజలు రైతులు భక్తులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమం ఈరోజు నుండి మూడు రోజులు మరియు నాల్గవ రోజు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కి పొంగళ్ళు సమర్పించుట కార్యక్రమములు జరుగును, ఈ సందర్భంగా రైతులందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అప్పు తీర్చలేనేమోనని పురుగుమందు తాగాడు

-ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



**జి.కొండూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** చేసిన అప్పులు తీర్చలేనేమోనని భయంతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఒక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా, నక్కవరం మండలం, రేబాక గ్రామానికి చెందిన సిగిరెడ్డి నగేష్(32) తన భార్య సిగిరెడ్డి పద్మ, కుమార్తె,ఒక కుమారుడుతో కలిసి ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, కందులపాడు గ్రామ పరిధిలోని చేగిరెడ్డిపాడు గ్రామ శివారులో ఉన్న నాటుకోళ్ల ఫారంలో పని చేసేందుకు గత కొద్దిరోజుల క్రితం వచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమం అవుతున్న నగేష్ తనకున్న రూ.3 లక్షల అప్పుని తీర్చలేనేమోననే భయంతో ఈ నెల అనగా జూన్ 7వ తేదీన పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు నగేష్ ని విజయవాడలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు.


IN THE COURT OF THE III ADDL . SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.NO.842/2018

Between :

1. Smt. Kusuluru Suseela
2. Kusuluru Srinivasulu Reddy

------Plaintiffs

1. Mohammed Meharunnisa And 6 Others

------Defendants

To.,

8. Shaik Shukur S/o. Shaik Akbar, Muslim, aged about 48 years, Resident of D.No: 12-9018, Pandurangapeta, Tenali, Guntur Dist.,

9. Shaik Asma D/o. Shaik Bibi, C/o. Janibhasha Shaik, Muslim, aged about 35 years, House - wife, Residing at D.No.: 13-10-14, Imam Khan Street, VTC. Katevaram, P.O.Marrispeta,Tenali. Guntur Dist.

**NOTICE**

పైన పేర్కొనబడిన ఇంజక్షన్ దావా గ్రంథం నందు 4 వ ప్రతివాది అయిన శ్రీమతి షేక్ బిబి గారు కాల ధర్మం చెందినందున ఆమె యొక్క వారసులైన 8 మరియు 9 ప్రతివాదులను పార్టీలుగా చేర్చుటకు పిటిషనర్ I.A. No. 257/24 ఆలస్యమును మన్నించమని, I.A.No. 255/24 Abatement Set Aside చేయమని మరియు IA No.256/24 legal representatives గా చేర్చమని మూడు పిటిషన్లు దాఖలా చేసి ఉన్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి పైన పేర్కొన్న ప్రతివాదులు 8 మరియు 9 వారు ది. 18/6/2025 తేదీన ఉదయం 10:30 కు పైన తెలిపిన కోర్టు ముందు మీరు గాని మీ వకీల్ ద్వారా గాని హాజరుకావలెను. లేనిచో మీ పరోక్షమున స్వీకరించి కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుదురు.

**వాయిదా తేదీ : 18/6/2025.**

ఇట్లు

**సిహెచ్ సుబ్బారావు,** అడ్వకేట్

అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ.

సెల్ 98482 77646


# స్టేట్ బ్యాంక్ ఋణాలలో వ్యవసాయదారులకు అధిక ప్రాధాన్యం


-యస్.బి.ఐ రీజనల్ మేనెజర్ ఆర్.రాఘవరావు




**హనుమాన్ జంక్షన్, జూన్ 11 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామము లోని కమ్యూనిటీ హాల్లో హనుమాన్ జంక్షన్ భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో లబ్దిదారులు, రైతులతో వ్యవసాయ ఋణముల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య, అతిధిగా పాల్గొన్న యస్.బి.ఐ. రీజనల్ మేనేజరు ఆర్.రాఘవరావు మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ భారతీయ స్టేట్ బ్యాంక్ 246 కోట్లు వార్షిక టర్నోవరు కాగా వ్యవసాయదారులకు సంబంధించి అధిక ప్రాధాన్యత ఇచ్చి 100 కోట్లు వివిధ రకాల వ్యవసాయ ఋణాలు ఇస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలని విజ్ఞప్తి చేసారు. సభలో అతిథిగా పాల్గొన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ. హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ లో రద్దీని తగ్గించడానికి వ్యవసాయ దారులకు, డ్వాక్రా గ్రూపు సభ్యులకు వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, రంగన్న గూడెం గ్రామము లో ఎస్.బి.ఐ. ఎటిమ్ ఏర్పాటు చేయాలని, సి.ఎస్.ఆర్ క్రింద గ్రామము లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ చీఫ్ మేనేజరు బి. రామరావు గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీ నారాయణ, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథ రామయ్య, ఫీల్డు ఆఫీసరు జి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఏరువాక సందర్భంగా ఆదర్శ రైతులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, లావు వీరరాఘవయ్య, కసుకుర్తి కృష్ణారావు, తుమ్మల దశరథ రామయ్య లను ఎస్.బి. ఐ అధికారులు ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.




**ఘంటసాల: అవనిగడ్డ,జూన్ 11 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. బుధవారం ఘంటసాల మండలం ఘంటసాలపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జాతీయ ఆరోగ్య మిషన్ 15 ఆర్థిక సంఘం హెల్త్ నిధులు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యరంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో పేదల కోసం విస్తృత వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నరన్నారు. అనంతరం దేవరకోటలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృషి సంకల్ప సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. అనంతరం దేవరకోటలో ప్రముఖ రైతు నాయకులు వేమూరి రత్నగిరి పొలంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఎడ్ల జతకు దాణా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఎడ్ల జతతో అరక దున్ని ఏరువాక పౌర్ణమి వేడుకలను ఉత్సాహంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను మండలం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్.....



**కృత్తివెన్ను,జూన్ 11 (వార్తాప్రభ):** తొలిత కృత్తివెన్ను గ్రామంలో 20 లక్షల వ్యాయామంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం వంటిల్లు గ్రామంలో 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆక్వా ల్యాబ్ కొరకు కాగిత కృష్ణ ప్రసాద్ భూమి పూజ , శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్తివెన్ను మండలం ఆక్వా కల్చర్ కు ప్రసిద్ధి కాల్చిందని అయినప్పటికీ ఇక్కడ ఆక్వా ల్యాబ్ లేకపోవడంతో రైతులు భీమవరం, కైకలూరు వంటి ఇతర ప్రదేశాలకు వెళ్లి ఈ ల్యాబ్ టెస్టులు నిర్వహించుకునేందుకు వెళ్ళవలసి వస్తుండడంతో రైతులు అభ్యర్థుల మేరకు కృత్తివెన్నులో ఈ ఆక్వా ల్యాబ్ ను నిర్మించినట్లు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ ల్యాబ్ లో వాటర్ ఫాయిల్ మరియు అనేక వ్యాధులకు సంబంధించిన వైరస్ టెస్టులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు నోచుకోకపోవటంతో ప్రజలు గమనించి తన కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీ ఇచ్చి గెలిపించిందని ఆయన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటమే అనేక సంక్షేమ కార్యక్రమాలు తోపాటు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి: కలెక్టరు ఆర్ మహేష్

**ముమ్మిడివరం,జూన్ 11 (వార్తాప్రభ) :** విద్యా సంవత్సరం ప్రారంభమవు తున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు. మండల పరిధిలోని ఠానేలంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ఇటీవల చేపట్టిన అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించిన సమయంలో పలు పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు చేపట్టిన పనుల తీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు. పాఠశాల చుట్టూ తుప్పలు జెసిబి సహాయంతో తొలగించే పనులు స్టీల్ లెటర్లతో నేమ్ బోర్డులు ఏర్పాటు కిచెన్లోని బియ్యం కూరగాయలు కడిగిన నీరు అక్కడి కక్కడే ఇంకి పోయేందుకు నిర్మించిన సంపులు పరిశీలించారు. కిచెను పాఠశాలలలో వాటిస్థానే కొత్త మోటార్లను ఏర్పాటు,అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్టర్లను 15 సీసీ కెమెరాలను పరిశీలించారు లైట్లు ఫ్యాన్లు రిపేరు పనులను ఎలక్ట్రికల్ పంపింగ్ సెప్టిక్ ట్యాంకు క్యాంపస్ పెయింటింగ్,పెయింటింగ్ పై కొటేషన్లు రెండు ఆరో ప్లాంట్లో రిపేరు పనులను తరగతి గదులు మరుగు దొడ్లకు కొత్త తలుపులు దోమల మెస్సులు ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. గురుకు లాలలో ప్రవేశించి విద్యాభ్యాసం చేసే బాలికలకు అన్ని వసతులు ఉండేలా ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎప్పటి కప్పుడు పరివేక్షిస్తూ ఉండాలని సూచించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188